ప్రజాశక్తి
బుధవారం 19 నవంబర్ 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు







కోయవారిపాలెం కొనుగోలు కేంద్రం నుండి వెనుదిరుగుతున్న పత్తి ట్రాక్టర్లు

పత్తి రైతులకు ఆంక్షల కష్టాలు

- తేమ శాతం 12 దాటితే తిరస్కరణ
- ఎకరాకు గరిష్టంగా 7 క్వింటాళ్లే కొనుగోలు
- కనీస మద్దతు ధర కోసం ఆరబెట్టుకోని రావాలని వత్తిడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పత్తి కొనుగోలుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన నిబంధనలు రైతులకు శరాఘాతంగా మారాయి. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, ఎకరాకు రూ.7 క్వింటాళ్లను మాత్రమే కొనాలనే నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారాయి. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి సాధించేందుకు అవకాశం ఉండగా మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతుల్లో ఆందోళన నెలకొంది.

పల్నాడు జిల్లాలో 2.26 లక్షల ఎకరాలు, గుంటూరు జిల్లాలో 60 వేల ఎకరాల్లో ఈ ఏడాది పత్తి సాగు చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది రెండు జిల్లాల్లో కలిపి 70 వేల ఎకరాల్లో తక్కువగానే పత్తి సాగైంది. ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవడంతో పాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీపంలోని కొనుగోలు కేంద్రంగా ఉన్న జిన్నింగ్ మిల్లులకు వెళ్లాల్సి ఉంది. పత్తిలో తేమ శాతం 12 శాతం మించితే అధికారులు తిరస్కరిస్తున్నారు. ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మంగళవారం 14 శాతం తేమ ఉందని సిసిఐ అధికారులు పత్తిని కొనకుండా తిరస్కరించారు. దీంతో రైతులు ఆందోళనకు దిగారు. గుంటూరు రూరల్ మండలం చోడవరం గ్రామానికి చెందిన రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రానికి పత్తి ట్రాక్టర్లు తీసుకొని రాగా తేమ శాతం 14 ఉందని తిరస్కరించడంతో వారు స్థానిక

2లో

తేమ సాకుతో తిరస్కరణ

- సిసిఐ కొనుగోలు కేంద్రంలో కొర్రీల కిరికిరి
- పంట అమ్ముకోలేక వెనుదిరిగిన పత్తి రైతులు
- జిఎంతో ఎమ్మెల్యే మాట్లాడినా దక్కని ఫలితం
- పొగాకు మాదిరే పత్తీ తయారవుతుందని రైతుల ఆందోళన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పత్తిని అమ్ముకోవడానికి నానా తంటాలు పడిన కొనుగోలు కేంద్రానికి పంటను తెచ్చిన రైతులు చివరికి బయ్యర్ల తీరువల్ల వెనుదిరుగుతున్నారు. ఎమ్మెల్యే వచ్చి సిసిఐ అధికారులతో మాట్లాడిన ఫలితం లేకపోయింది. వివరాల ప్రకారం.. మండలంలోని కోయవారిపాలెంలోని శివసాయి టిఎంటి కాటన్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చోడవరానికి చెందిన రైతులు రెండు ట్రాక్టర్లలో పత్తిని తీసుకుని మంగళవారం ఉదయం 8 గంటలకు వచ్చారు. వీరి వివరాలు సిబ్బంది నమోదు చేసుకోగా పత్తిని 11 గంటలకు పరిశీలించిన బయ్యర్... తేమ శాతం 14 ఉందని, కొనడం వీలవదని చెప్పారు. దీంతో రైతులు ఎమ్మెల్యే బి.రామాంజనేయులను ఫోన్ ద్వారా సంప్రదించడంతో ఆయన కొనుగోలు కేంద్రానికి వచ్చారు. రైతుల చెప్పిన విషయాలు ఉన్న అనంతరం సిసిఐ జనరల్ మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అయినా ఫలితం లేకపోవడంతో పత్తిని మిషన్ ద్వారా గ్రేడింగ్ చేసుకోవాలని, వ్యర్థాలను తొలగించిన అనంతరం అమ్ముకోవాలని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. ఇందుకు రైతులు అంగీకరించకపోవడంతో రెండ్రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చే వరకూ ఆగాలని ఎమ్మెల్యే చెప్పారు. అయినా సంతృప్తి చెందని రైతులు తమ పంటతో వెనుదిరిగారు. అయితే ఇప్పటికే గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులు పత్తిని కొంటున్నారని, వారికి అమ్ముకుందామన్నా... తాము కొనుగోలు కేంద్రానికి వచ్చి పంటను వెనక్కు తీసుకెళ్లినట్లు తెలిస్తే క్వింటాళ్ రూ.2 వేలకు కూడా కొనరని రైతులు వాపోయారు. ఇదిలా ఉండగా పత్తిని గ్రేడింగ్ చేసుకోవడమూ తమకు తలకు మించిన భారమని రైతులు చెబుతున్నారు. ట్రాక్టర్ పత్తి లోడింగ్ అన్‌లోడింగ్‌కు రూ.1600 అవుతుందని, గ్రేడింగ్ మిషన్‌కు క్వింటాళ్‌కు రూ.120 చొప్పున ఇవ్వాల్సి ఉంటుందని, పైగా అక్కడ పని చేయడానికి నలుగుర్ని పెట్టుకోవాల్సి ఉంటుందని అంటున్నారు.

ఇదిలా ఉండగా పత్తి కొనుగోళ్లపై ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి అమ్మకానికి నమోదు చేసుకున్న రైతుల వద్దకే వెళ్లి పంటను కొనేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు

2లో



రైతులు తెచ్చిన పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పంట కొనని కేంద్రాలు ఎందుకు?

మా పత్తిని కొనని కొనుగోలు కేంద్రాలు ఎందుకు? తీసేయండి. తుపాను వల్ల నాణ్యత దెబ్బతింది. కాయ, తేమ ఉంటుంది. దీన్నే సాకుగా చేసుకుని కొనడం లేదు. ఇక్కడ కొనకపోతే ప్రైవేటు వ్యాపారులకు కూడా అమ్ముకోలేం. మా పరిస్థితిని ఎవరికి చెప్పుకోవాలి. పొగాకు మాదిరే పత్తి పంటా మరేలా ఉంది.


బెజగం సాంబయ్య, చిరతనగల నాగరాజు, చోడవరం, గుంటూరు రూరల్.



ట్రిపుల్ ఐటిలో విద్యార్థి మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి

గుంటూరులో ప్రజా సంఘాల క్యాండిల్ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటిలో బీ.టెక్ (ఈఈఈ) మూడవ సంవత్సరం విద్యార్థి ప్రత్తిపాటి సృజన్ మృతి ఘటనలో బాధజత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్ వరకూ మంగళవారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు కొట్టి చంపి, ఫ్యాన్‌కు ఉరివేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారని, దీనిపై విద్యాశాఖ మంత్రి ఇంత వరకూ స్పందించకపోవటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి సత్వరం స్పందించాలని కోరారు. విద్యార్థి తల్లిదండ్రులు జ్యోతి, శివకృష్ణ మాట్లాడుతూ తమ బిడ్డను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని, ర్యాగింగ్‌కు మరొక విద్యార్థి బలికాకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విసికె పార్టీ నాయకులు ఎన్.జె.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థిని కొట్టి చంపిన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యాశాఖ మంత్రి స్పందించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కిరణ్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాంగింగ్ విద్యార్థుల ప్రాణాలను బలిగొనే స్థాయికి చేరిందన్నారు. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలేమీ తీసుకోవట్లేదన్నారు. హాస్టల్స్‌లో, విద్యా సంస్థల్లో ర్యాగింగ్ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, సృజన్ మృతిపై సమగ్ర విచారణ జరిపి నిందితుల్ని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో రజకసేవా సమితి నాయకులు జె.శ్రీనివాసరావు, నాయీబ్రాహ్మణ జెఏసి నాయకులు టి.నరసింహారావు, జివిఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వీరయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆర్.కమలకుమారి, విల్సన్, బి.అనిల్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



పీజీ ప్రశ్నాపత్రంగా చేతిరాత ప్రతి!

- వర్సిటీ అధికారుల మరో అడ్డగోలు చర్య
- పరిశీలకుల నియామకం పైనా విమర్శలు

ప్రజాశక్తి - గుంటూరు రూరల్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ విభాగ అడ్డగోలు పనితీరు మంగళవారం ప్రారంభమైన పీజీ విభాగ మూడవ సెమిస్టర్ పరీక్షల్లో మరోమారు వెలుగు చూసింది. బీఈడీ పరీక్ష పత్రం లీకేజీ... గడువు పూర్తయిన తర్వాత పున:మూల్యాంకనం ఫలితాలు విడుదల లాంటి అనేక వివాదాలతో అభాసుపాలైన పీజీ విభాగం తాజాగా పరీక్ష పత్రాల రూపకల్పనలో తన నిర్లక్ష్యం చాటింది. పీజీ ఎంఎస్సీ మూడో సెమిస్టర్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో మంగళవారం పేపర్-1 'ది రెపెవ్‌టిక్' న్యూట్రిషన్ సబ్జెక్టులో నిర్వహించగా చేతిరాతో రాసిన నమూనా పరీక్ష పేపర్‌ను అసలు ప్రశ్నాపత్రంగా ఇవ్వడంతో విద్యార్థులు నివ్వెరపోయారు. పైగా అందులోని రాత అర్థమవ్వక తలలు పట్టుకున్నారు. స్టాటిస్టిక్స్ డిపార్ట్మెంట్లో జరిగిన పరీక్షలో పాత ప్రశ్నాపత్రం పేపర్ టైటిల్‌తో పరీక్ష జరిగింది. డిజైన్ అండ్ ఎనాలోసిస్ ఆఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ అదే ప్రశ్నాపత్రం ఇచ్చి పరీక్ష హాల్లో ఎనాలసిస్ అనే పదాన్ని కొట్టి వేయించారు. కానీ ఆ సిలబస్‌కు ఈ సిలబస్‌కు కొంత వ్యత్యాసం ఉంది. దాని ప్రకారం ఒకే యూనిట్ థర్డ్ ఆర్డర్ ఫ్యాక్టోరియల్ ఎక్స్‌పెరిమెంట్స్ అనే దాంట్లో నుండి ఎక్కువ

2లో



సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కొల్లిపర

సిఐటియు అఖిలభారత 18వ మహాసభను జయప్రదం చేయాలని నాయకులు ములకా శివసాంబిరెడ్డి కోరారు. ఈ మేరకు స్థానిక కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం మహాసభ కరపత్రం ఉద్యోగులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే ఐదు రోజుల మహాసభ జరుగుతుందని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరచటం సిఐటియు ఆశయమని చెప్పారు. పాలకులు, పెట్టుబడిదారులు ఒక్కటై కార్మిక వర్గంపై దాడి చేస్తున్నారని, వీటిని తిప్పికొట్టేందుకు సిఐటియు పోరాడుతోందని చెప్పారు. కార్యక్రమంలో కొల్లిపర సహకార సంఘం సీఈవో గుదిబండి శివనాగిరెడ్డి, తూములూరు సహకార సంఘం సీఈవో ఆరుమళ్ల పూర్ణరెడ్డి, బొంతు లక్ష్మారెడ్డి, అత్తోట సహకార సంఘం సీఈవో గనిపిశెట్టి విజయ భాస్కర్, వల్లభాపురం సహకార సంఘం సీఈవో, గంపల వెంకటరావు, ఎర్ర కోటేశ్వరరావు, అవుతూ స్వాతి, వి.గౌతమి పాల్గొన్నారు.



పేద విద్యార్థి చదువుకు సాయం

ప్రజాశక్తి - వెల్దుర్తి

దుర్గి మండలం, అడిగొప్పుల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాగంటి బాలకృష్ణ, మండల టీడీపీ యువ నాయకులు యాగంటి నరేష్ సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అడిగొప్పుల గ్రామానికి చెందిన మాశెట్టి భాస్కరరావు అనే విద్యార్థికి ఉన్నత చదువులు ఆర్థిక భారం కావడంతో విషయం తెలుసుకున్న బాలకృష్ణ, నరేష్ పీ-4 ద్వారా విద్యార్థి చదివించేందుకు ముందుకు వచ్చారు. బుధవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో విద్యార్థిని దత్తకు తీసుకున్నట్లు ప్రకటించారు. బాలకృష్ణ, నరేష్ చేరో రూ.50 వేల చొప్పున అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పి4 ద్వారా దాతలు ముందుకు వస్తే పేదరికం దరిచేరదన్నారు.

జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు మంగళగిరి విద్యార్థిని



ప్రజాశక్తి - మంగళగిరి

కాకినాడలో నవంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ 39వ సబ్ జూనియర్స్, కాడెట్, సీనియర్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో మంగళగిరికి చెందిన అమరావతి టైక్వాండో అకాడమీ క్రీడాకారులు పతకాలు దక్కించుకున్నారు. బాలికల విభాగంలో పి.రాధిక గోల్డ్ మెడల్ సాధించగా, టి.దేవయానీ బ్రాంజ్ మెడల్ సాధించింది. బాలుర విభాగంలో ఎం.హిందీష్ విజయసాయి, జి.సాయి ఈశ్వర్ కార్తికేయ సిల్వర్ మెడల్ సాధించగా, పి.ప్రణీత్ బ్రాంజ్ మెడల్ సాధించారు. రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన పి.రాధిక పంజాబ్‌లో జరగనున్న జాతీయ స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారని గుంటూరు జిల్లా టైక్వాండో జనరల్ సెక్రటరీ పి.సుబ్బారావు తెలిపారు. పతకాలు సాధించిన వారిని, కోచ్ దుర్గాప్రసాద్‌ను సుబ్బారావు అభినందించారు.

రాజధాని రైతుల, ప్రజల సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సమస్యల పరిష్కారం కోసం రాజధాని రైతులు ఎంతకాలం ఎదురు చూడాలని, ఒట్టి మాటలతో రైతులను ఇంకెంతకాలం మభ్యపెడతారని ప్రశ్నించారు. కార్పొరేట్లకు భూములు ధారాదత్తం చేస్తూ భూములిచ్చిన రైతులను పట్టించుకోరా అని నిలదీశారు. అమరావతి రాజధానికి పార్లమెంట్లో చట్టబద్ధతకు అభ్యంతరాలు లేకున్నా ఆలస్యమెందుకని, సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న మూడు రాజధానుల కేసు, ఆర్ 5 జోన్ కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. రాజధాని గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించాలని, పూలింగ్‌కు ఇవ్వని భూముల్లో ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లను మార్చాలని కోరారు. వార్షిక కౌలు బకాయిలను విడుదల చేయాలని, గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిడ్కోఇళ్లపై ఉన్న బ్యాంకు రుణాలను ప్రభుత్వమే చెల్లించాలని, రాజధాని, మంగళగిరి ప్రాంతంలో స్థానిక సంస్థలకు నిర్వహించడం ద్వారా ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అవకాశం కల్పించాలని కోరారు.

అడ్డంకులు పెట్టకుండా సహకరించండి



ప్రజాశక్తి- తాడేపల్లి

స్థానిక సుందరయ్య నగర్‌లో డ్వాక్రా మహిళల సమావేశం మంగళవారం జరిగింది. సూర్యావతి ఎస్-ఎల్ఎఫ్ మాజీ అధ్యక్షులు ఉష, బాధ్యులు గిరిజ, సుధా మాట్లాడుతూ అవినీతికి తావులేని ఎస్ఎల్ఎఫ్ తమ లక్ష్యమని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఎస్ఎల్ఎఫ్‌కి ఆర్‌పిని నియమించాలని వివిధ దశల్లో అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్‌డీని కలిసిన మీదట జనరల్ బాడీ వెయ్యడం జరిగిందని చెప్పారు. ఆర్పీని ఎన్నుకునే హక్కు ఎస్ఎల్ఎఫ్‌దేనని, ఇందులో ఎవ్వరి ప్రమేయం వుండరాదన్న మెప్మా నిబంధన ప్రకారమే సభ్యులు ఆర్పీ ఎన్నికను నిర్వహించారు. సాయి ప్రసన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎల్ఎఫ్ తీర్మానాన్ని ఆమోదించాలని, తగు సహకారాన్ని అందించాలని కోరారు.

పెనుమాక జెడ్‌పి పాఠశాలలో బాలల దినోత్సవం



ప్రజాశక్తి- తాడేపల్లి

షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా పెనుమాక జెడ్‌పి పాఠశాలలో మంగళవారం బాలలదినోత్సవం నిర్వహించారు. సిస్టర్ విద్యా మాట్లాడుతూ బాలల హక్కులను వివరించారు. నాగపూర్ నుండి వచ్చిన చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఎమ్‌డిఓ మేనేజర్ సంజయ్ బరాయ్ మాట్లాడుతూ పిల్లలలో భవిష్యత్ తరంలో డాక్టర్స్, లాయర్స్, ఇంజనీర్స్ , టీచర్స్ ఇలా ఉన్నత ఉద్యోగాలు పొంది, రేపటి పౌరులుగా సమాజ నిర్మాణ కార్యకర్తలు అవుతా రని అన్నారు. పిల్లలకు మంచి జీవనం, సురక్షిత వాతా వరణం అందించాలనే అంతర్జాతీయ ఒప్పందాలు కూడా నిర్ధారించాయని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం అనంత శివ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ కన్వీనర్ కె.రామారావు, గుడ్‌షెపర్డ్ సిబ్బంది కె.అనూష, ఎ.పోతురాజు, అనిల్ కుమార్, నాగమణి, మోహనరావు పాల్గొన్నారు.



ఫార్మసీ విద్యార్థులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ తేజో మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. విద్యార్థినులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. తేజో మూర్తి మాట్లాడుతూ బుధవారం ఉదయం ఫార్మసీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఎన్ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మస్తానమ్మ, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.విజయ్ కిషోర్, పావని, దివ్య భార్గవి, రజిత, కృష్ణవేణి పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ రెండో విడత

ప్రజాశక్తి - క్రోసూరు : అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంలో భాగంగా రెండో విడత నిధు లను ఈ నెల 19న జమ చేయనున్నట్లు ఎడిఎ మస్తానమ్మ తెలిపారు. క్రోసూరు డివిజన్ పరిధిలోని 39842 మంది రైతులను అధికారులు పథకానికి అర్హులుగా తేల్చారు. రెండో విడత రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద రూ.2 వేలు కలిపి రూ.7 వేలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయని, రైతు సేవా కేంద్రాలతో పాటు అన్నదాత సుఖీభవ వెబ్సైట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మనమిత్ర యాప్ ద్వారా కూడా తెలుసుకోవచ్చని చెప్పారు. అచ్చంపేట మండలంలో 9225, అమరావతి మండలంలో 9253, బెల్లంకొండ మండలంలో 4836, క్రోసూరు మండలంలో 9969, రాజుపాలెం మండలంలో 6559 మంది అర్హులకు 25.83 కోట్లు నగదు జమ చేస్తారని తెలిపారు.

పీజీ ప్రశ్నాపత్రంగా చేతిరాత ప్రతి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నలు ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. పీజీ విభాగంలో అనేక తప్పిదాలు జరిగినా ఉన్నతాధికారులు మిన్నకుండడం.. మంత్రి పేషీ ఆదేశించినా చర్యలు తీసుకోపోవడంతో విమర్శల పాలవుతోంది.

పరిశీలకులను నియమించడంలో మాయాజాలం

పరీక్షల తనిఖీ బృందాల నియామకంపైనా విమర్శలు వస్తున్నాయి. బాపట్లలోని ఒక సెంటర్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులకు అదే కళాశాల డిగ్రీ లెక్చరర్‌ను పరిశీలకులుగా నియమించారు. పల్నాడులోని ఒక కళాశాల కరస్పాండెంట్ కం ప్రిన్సిపల్ ప్రతి పరీక్షకు గత 14 నెలలుగా తనిఖీ బృందంలో నియమితులవుతున్నారు. కొన్నేళ్లుగా ప్రతి పరీక్షకూ వారే పరిశీలకులుగా వ్యవహరిస్తున్న ఒంగోలులోని ఒక లెక్చరర్‌ను స్క్వాడ్‌గా నియమించారు. ఒకే పరిశీలకులను నెల తరబడి విధులు కేటాయిస్తుంటే కళాశాలల్లో తరగతులు ఎలా జరుగుతున్నాయో... సెంటర్లలో ఎలా అవగాహన ఉంటుందో అనే సందేహాలొస్తున్నాయి. దీనిపై పీజీ కో-ఆర్డినేటర్ వివరణిస్తూ సమయాభావం వల్ల ప్రశ్నాపత్రాన్ని రూపొందించలేకపోయామని పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు వివరణిచ్చారు. ఫుడ్ అండ్ న్యూట్రిషన్ పరీక్ష పత్రాన్ని పొరపాటున రాశామని, భవిష్యత్తులో తప్పిదాలు జరగకుండా చూస్తామని చెప్పారు.

పత్తి రైతులకు ఆంక్షల కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే బి.రామాంజనేయులు దృష్టికి తీసుకువెళ్లారు. అధికారుల తీరును ఎమ్మెల్యే తప్పుపట్టారు. అధికారులు కొనుగోలుకు సుముఖత చూపకపోవడంతో కొంత మంది రైతులు ట్రాక్టర్లతో వెనుదిరిగారు. తేమ శాతం 8 నుంచి 12 శాతం వరకు ఉంటే కనీస మద్దతు ధర రూ.8110 ఇవ్వడం లేదని చెబుతున్నారు. పత్తిని రైతులు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అధికారులు తెలిపారు. గరిష్టంగా 12 శాతం కంటే ఎక్కువ తేమశాతం ఉంటే కొనుగోలుకు అనుతించడంలేదు. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు ప్రస్తుతం మంచుకురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమశాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని రైతులు తెలిపారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌ను రద్దుచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పత్తిని కొనుగోలు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంగళవారం ప్రకటించారు. మొంథా తుపాను ప్రభావంతో పత్తి నాణ్యత సిసిఐ నిర్దేశించిన ప్రమాణాలకు తగ్గట్టుగా లేకపోవడంతో అన్ని రకాల కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. తేమ శాతం 12నుండి 18 శాతం వరకు ఉన్న పత్తిని కొనుగోలుపై ప్రతిష్టంభన నెలకొంది.

తేమ సాకుతో తిరస్కరణ

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని చెప్పారు. తేమశాతం కారణంగా కొనకుండా తిరస్కరించడం గతంలో లేదని, అవసరమైతే క్వింటాళ్‌కు ఒకటిరెండు కిలోలల పత్తిని మినహాయించేవారని అన్నారు. గ్రేడింగ్ మిషన్ వద్ద ఇతరుల పత్తి ఉండడంపై ప్రత్తిపాడు మార్కెట్ యార్డు సూపర్ వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. యాప్‌లో నమోదు చేసుకున్న రైతుల పత్తి కాకుండా ఇతరుల పత్తి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దళారులను ప్రోత్సహిస్తే మిల్లు లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు తెచ్చుకున్న పంటను ఆరబెట్టుకుని అమ్ముకునేలా జిన్నింగ్ మిల్లుల యజమానులు సహకరించాలని కోరారు.



గ్రేడింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - దుర్గి

దుర్గి మండలం ఓబులేశుని పల్లె గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల ఎదురు ప్రధాన రహదారిపై వున్న స్పీడ్ బ్రేకర్ పలు ప్రమాదాలకు కారణమవుతోంది. తాజాగా నర్సరావుపేట నుండి కాకుమాను వెంకటేశ్వర్లు నాగార్జున సాగర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండుగా రహదారిపై వున్న స్పీడ్ బ్రేకర్ వలన బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుండటంతో ప్రథమ చికిత్స అనంతరం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఓబులేశుని పల్లె ప్రధాన రహదారిపై వున్న స్పీడ్ బ్రేకర్ నిబం ధనలకు విరుద్ధంగా రెండు అడుగుల ఎత్తులో నిర్మించారు. దానిపై ఎటువంటి చారలు, గుర్తులు లేకపోవటం, హెచ్చరిక బోర్డు లేక పోవటం వలన పలు ప్రమాదాలు జరుగు తున్నాయి. మాచర్ల-



చికిత్స పొందుతున్న కానుమాను వెంకటేశ్వర్లు

నర్సరావుపేట ప్రధాన రహదారి కావ టంతో వచ్చేపోయే వాహనాలు సంఖ్య అధికంగా వుంటుంది. పాఠశాల వద్ద విద్యార్థుల రక్షణ కోసం ఏర్పాటు చేసి స్పీడ్ బ్రేకర్ ఎత్తు ఎక్కువగా వుండటంతో ప్రమాదం జరుగుతోంది. ఈ విషయం ఆర్ ఆండ్ బి డిఇ రమణయ్య దృష్టికి తీసుకు పోగా ఆ స్పీడ్ బ్రేకర్ ను తొలగిస్తామని చెప్పారు.

రేపు సర్వ సభ్య సమావేశం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రేపు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎండిఓఅత్తోట దీప్తి మంగళవారం తెలిపారు. ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్న సమావేశంలో సభ్యులు అందరూ విధిగా హాజరవ్వగలరని కోరారు.

10వ తరగతి సర్టిఫికెట్ పోయినది

ముప్పాళ్ళ మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్రీ రంగమ్మ తండ్రి పేరు యల్లమందారెడ్డి చాగంటివారి పాలెం గ్రామం నుండి స్థానిక ముప్పాళ్ళ మండల తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి సత్తెనపల్లికి సర్టిఫికెట్లు తీసుకుని వ్యక్తిగత పని నిమిత్తం వెళ్ళుతూ బస్సు ఎక్కుతుండగా పదవతరగతి మార్కుల సర్టిఫికేట్ రిజిస్టర్ నెం.0276733 ఉన్న సంచి ఎక్కడో జారిపోయినది.ఎవరికైనా దొరికిన యెడల నాకు సమాచారం ఇవ్వగలరనీ లేదా నా ఫోన్ నెం.**94402 83726** సంప్రదించగలరని మనవి.

Suit Summons
IN THE COURT OF THE HON□BLE II ADDL.CIVIL JUDGE(JUNIOR DIVSION):: SATTENAPALLI
OS No: 82 /2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager ... Plaintiff
And
M/s. Moulali Hardwares,Rep. by its Prop. Shaik Baji .. Defendant

To,
M/s. Moulali Hardwares,Rep. by its Prop. Shaik Baji,S/o. Moulali, Door No.2-4/6, Krosur Road, Amaravathi Palnadu District-522020.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:12-12-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:12-12-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9393937176.

Suit Summons
IN THE COURT OF THE HON□BLE II ADDL.CIVIL JUDGE(JUNIOR DIVSION):: SATTENAPALLI
OS No: 116 /2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager ... Plaintiff
And
M/s. Ambhika Dresses,Rep. by its Prop. B.Nagarjuna Reddy .. Defendant

To,
M/s. Ambhika Dresses,Rep. by its Prop. B.Nagarjuna Reddy,S/o. Seetharami Reddy,Door No.7-18-26, Guntur Road,Amaravathi, Palnadu Dt - 522020

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:03-12-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:03-12-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9393937176.

Suit Summons
IN THE COURT OF THE HON□BLE II ADDL.CIVIL JUDGE(JUNIOR DIVSION):: SATTENAPALLI
OS No: 125 /2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager ... Plaintiff
And
M/s. Saleem Dress and Garments Rep. by tis Prop. Shaik Saleem .. Defendant

To,
M/s. Saleem Dress and Garments Rep. by tis Prop. Shaik Saleem,S/o. Raj Mohammad, Shop No.102, Vasavi Market, Mangalagiri Road, Guntur, Guntur Dist - 522001

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:03-12-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:03-12-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9393937176.

Suit Summons
IN THE COURT OF THE HON□BLE II ADDL.CIVIL JUDGE(JUNIOR DIVSION):: SATTENAPALLI
OS No: 114 /2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager ... Plaintiff
And
M/s. Rama Krishna Furnitures,Rep.byits Prop. Nama Venkata Krishna Prasad .. Defendant

To,
M/s. Rama Krishna Furnitures,Rep.byits Prop. Nama Venkata Krishna Prasad, S/o.Venkata Rao,6-18-34, Krosuru Road, Amaravathi, Palnadu District - 522020

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:24-11-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 24-11-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9393937176.

Suit Summons
IN THE COURT OF THE HON□BLE II ADDL.CIVIL JUDGE(JUNIOR DIVSION):: SATTENAPALLI
OS No: 110 /2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager ... Plaintiff
And
M/s. Stephen Hardwares ,Rep. by its Prop. Kodamala Stephen .. Defendant

To,
M/s.Stephen Hardwares ,Rep. by its Prop. Kodamala Stephen,S/o Prabhudasu, Door No.26-24-31, Gundaraopet, 4th line, Naga rampalem, Guntur, Guntur Dist -522004

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:15-12-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:15-12-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9393937176.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE, JUNIOR DIVISION, NARASARAOPET
I.P. NO. 14/2025

Beteen :
Thati Itham Raju .... Petitioner
Vs
Arubandla Nirmala and others ... Respondents

To,
R2 : Yadlapalli Sambasiva Rao, S/o Galaiah, R/o Hanuman Nagar, 3rd Lane, Near Takshasila School, Guntur Town and District.
R6 : Sivaratri Nageswara Rao, S/o Venkateswarlu, R/o Raninagaram (V), Addanki (M), Bapatla Dist.
R7 : Palaparthy Sivaiah, S/o Venkateswarlu, R/o Kodandarama Nagar, 1st Lane, Guntur Town and Mandal, Dist.

పై నెంబరు గల పిటీషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసివున్నారు. కావున ది. 25-11-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదా : 25-11-12025

ఎం.హరీష్‌కుమార్,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ : 9000727483

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి నెం.45/2025

బిట్‌వీన్:
Devi Reddy Phaneendra ...పిటీషనర్
ఎదిరి
Vadapalli Dileep And others ...రెస్పాండెంట్స్

To:
R8: Dontha Venakta Lakshmi Siva Jyothi, W/o Bonnepalli Pavan Kumar,
R9: Bonnepalli Pavan Kumar S/o Veeraiah, Both Are R/o. D.No.21-24-9/1, Thangallavarist, Rajula Colony,Tenali.
R11: Mohammad Haneef, S/o Hussain,
R12: Mohammad Zainab, W/o Haneef Both Are R/o, D.No. 8/256, Flat No.501 Sri Balaji Rasidencey, Maruthi Nagar, Dilsukh nagar, Hyderabad.
R14:S.K.Subhani, S/o Karimullah, D.No.24-8-45,Bose Road, Tenali.
R15: Peddi Ratna Kumari, Back Side Road of Govt. ITI College, Tenali.
R16: Tadiboyina AppaRao, Near Itha Nagar Ramalayam, Tenali.

పై నెంబర్ పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటిసులు చేయించినను మీరు తీసుకో నందున ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.25-11-2025వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరొక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులతో)

వాయిదా: 25-11-2025

డి.వి.ఎన్. శిరీష
పిటీషనర్ తరుపు అడ్వకేట్, తెనాలి.
సెల్ నెం.9542670471

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ.217/2025 ఇన్ ఈ.పి.నెం.52/2010
ఇన్ ఓ.యస్.నెం.247/2006

_{ MH :
Vepuri Veeraiah S/o Venkata Swamy, Tenali ...పిటీషనర్/డి.హెచ్.ఆర్
ఎదిరి
Gajula Venkataswara Rao ...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్

To:
Gajula Venakateswara Rao, S/o Radha Krishna Murthy,Age 55 years, D.No.31-7-31-32 Natural Granites Tenali, Guntur Dist

పై నెంబర్ ఇ.పి.లో ఇ.ఎ.217/2025 పిటీషనులో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటిసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.03-12-2025వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులతో)

వాయిదా: 03-12-2025

రామిశెట్టి రాఘవేంద్రరావు,
బెల్లంకొండ సాంబశివరావు
పిటీషనర్ తరుపు అడ్వకేట్స్, తెనాలి.
సెల్ నెం.9959079598

జనరల్ నోటీసు

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL CIVIL JUDGE(SENIOR DIVISION): TENALI
I.P.NO.29/2025

Between:
Inty Madhavi .... Petitioner
And
1.Kosanam Pradeep kumar
2. Gumpala Simhadri
3. Grandhi Aditya
4.Madhalla Srinivasa Rao
5. Amarthala Srinivasa Rao
6.Myla Mahesh
7. Methuku Sowmya
8.Gogineni Prasanthi
9. Pedi Jayasree
10.Talamanchi Laya
11.Mastan Cowdary Vattikonda
12.Meka Sowmya
13.Kurakula Srinivas
14 Abothula Sairam
15.Madineni Manoj Kumar
16.Tadikonda Venkaiah
17.Kanisetti Neelamma
18.Thummi Sowjanya
19.Rajanala Madhulatha
20.Godavarthi Suresh
21.Sania Chauhan
22.Abothula Bhargava Ram
23.Mada Krishna Babu
24.Mekala Koteswara Rao
25.Mutyam China Balajiarao
26.Doddi Manoj Kumar
27.Sabbarapu Sai Durgesh
28.M.Phani Babu
29.Gajjala Vinod Reddy
30.Gidaluru Venkata Kiran Kumari
31.Erigela Pravallika
32.Takurthi Narayanamma
33.Nagiredla Rajeswari
...Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.25-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా ::25-11-2025

ఆర్.సుబ్బరావు
పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. 9885825675

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A No : 268/2025
in
O.S No : 139/2025

కాటసాని మహేశ్వరి .. పిటిషనర్/ వాది
యెదరి
కాటసాని అంకమ్మ మరియు 8 మంది .. రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు,
3వ రెస్పాండెంట్/ ప్రతివాది చిరునామా
చంటి నాగమణి భర్త వెంకటరామిరెడ్డి,
హౌస్ నెం: 4-8-103, కరణం వీధి,
చంద్రమౌళి నగర్, కొరిటె పాడు,
గుంటూరు నగరం, గుంటూరు జిల్లా.

పైనెంబర్ దావా మరియు పిటిషన్‌లో మీపై పరిహారం కొరకు దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 21-11-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 21-11-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీపరోక్షమందు దావా మరియు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 21-11-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్/వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 81/2023

BETWEEN
1.బండ్లమూడి షీలా రాణి
2.మాథవరపు షర్మిల ..... వాదులు
మరియు
గన్నమనేని లావణ్య మరియు ఇతరులు .... ప్రతివాదులు

1.బత్తుల ఈశ్వరచంద్ర కార్తిక్, **(4వ ప్రతివాది)**
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు గారి కుమారుడు,
2.బత్తుల ఋషి చంద్ర కార్తిక్, **(5వ ప్రతివాది)**
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు గారి కుమారుడు,
(నివాసం: ఫ్లాట్ నం. 403, 8వ లైన్,
శ్యామలానగర్,వాటర్ ట్యాంక్ సమీపంలో,
గుంటూరు, గుంటూరు జిల్లా),

వాదులు అయిన బండ్లమూడి షీలారాణి W/o శ్రీనివాసరావు, R/o పూనూరు గ్రామం మరియు మాథవరపు షర్మిల W/o శ్రీవెంకట కృష్ణయ్య, R/o ప్లాట్ నం.501, భవాని రెసిడెన్సీ, విద్యానగర్, గుంటూరు, గుంటూరు జిల్లా అను వారు దావాలోని A మరియు B షెడ్యూల్ ఆస్తులను 20 సమాన వాటాలుగా విభజించి, వాదులలో ఒక్కొక్కరికి వాటిలో 4వాటాలను కేటాయించవలసినదిగాకోరుచు మరియు వాటిని వారికి స్వాదీనం చేయమని, పరిహారము కోరుచు మీతో పాటు గన్నమనేని లావణ్య, గన్నమనేని తేజస్విని,గన్నమనేని సాయిసూర్య మరియు గన్నమనేని విజయకుమారిపై కోర్టులో దావా (O.S.No : 81/2023) ధాఖలు చేసినారు కావున, 2025 వ సంవత్సరం నవంబర్ నెల 26వ తారీకున పగలు గం.10.30 నిముషములకు పైకోర్టులో మీరు స్వయముగా గాని,ఖుద్దున గాని, హాజరై మీ సంజాయిషీ చెప్పు ఆన్సరు దాఖలు చేసుకొనుటగాని లేక అందుకొరకు సమయము కోరుకొనుట గాని చేయవలయును. లేని ఎడల మీపరోక్షమున వ్యాజ్యము ను విమర్శచేసి దావాతీర్మానము చేయుదురని తెలుసుకొనవలసినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చాగంటి సుబ్బారావు
అడ్వకేట్, పర్చూరు

నేటి నుండి పల్నాటి వీరారాధన ఉత్సవాలు


వీరుల గుడి

ప్రజాశక్తి - కారంపూడి

పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ. నాటి రణ క్షేత్రమే ఒకప్పటి కార్యంపూడి నేటి కారంపూడి. పల్నాటి యుద్ధంలో అసువులు బాసిన వీరులను స్మరించుకుంటూ జరిపే ఉత్సవాలే పల్నాటి వీరాచార ఉత్సవాలు. ఇలాంటి ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ నగరం తర్వాత కారంపూడిలోనే జరిగే ఉత్సవాలు ఈ ఏడాది బుధవారం నుండి 23వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగుతాయి. కార్తీక పౌర్ణమి నాడు పోతురాజుకు పడిగం కట్టడంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. ఆ తర్వాత కార్తీక అమావాస్య రోజున ఉత్సవాలను ప్రారంభిస్తారు. రాచగావు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు పేర్లతో 5 రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి.

11వ శతాబ్దంలో కారంపూడి నాగులేరు ఒడ్డునే గల రణభూమిలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు పల్నాటి యుద్ధం ఐదురోజులపాటు జరిగినట్లు చరిత్ర చెబుతోంది. యుద్ధంలో వీరులను స్మరించుకునేందుకు వీర్లదేవాలయం నిర్మించి ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికే బ్రహ్మనాయుడే అప్పగించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. మహాభారతాన్ని తలపించే ఈ యుద్ధానికి అనేక కారణాలున్నాయి. అనుగురాజు కుమారుడైన నలగాముడి పరిపాలనలో మంత్రి పదవిని నాగమ్మ అడగటంతో పల్నాడు చరిత్రకు అంకురార్పణ జరిగింది. అప్పటికే వైష్ణవం ద్వారా ప్రజలలో సమ సమాజ స్థాపనకు బ్రహ్మనాయుడు సుస్థిర స్థానం పొందాడు. ఇదే క్రమంలో శైవమతాన్ని ప్రబోధిస్తూ నాగమ్మ పల్నాడులో ముఖ్య స్థానం సంపాదించింది. ఈ క్రమంలో పల్నాటి రాజ్యాం రెండు ముక్కలైంది. అలుగురాజు మొదటి భార్య సంతానమైన నలగామరాజుకు గురజాల, రెండవ భార్య సంతానమైన మలిదేవులకు మాచర్ల రాజ్యాంగా పంపకాలు జరిగాయి. మాచర్ల రాజ్యానికి మంత్రిగా బ్రహ్మనాయుడు, గురజాల రాజ్యానికి నాయకురాలు నాగమ్మ మంత్రిగా పని చేశారు. దాయాదుల మధ్య పోరే పల్నాటి యుద్ధం. నాగమ్మ పన్నిన కుట్రలు కుతంత్రాలతో బ్రహ్మనాయుడు వనవాసం చేసినట్లు కూడా చరిత్ర చెబుతోంది. కోడిపోరుతో ఓడిన మాచర్ల రాజ్యాన్ని తిరిగి మలిదేవులకు అప్పగించాలని గురజాల రాజు నలగాముని వద్దకు సంధికి వెళతాడు. ఈ క్రమంలో నాగమ్మ ప్రభావంతో చల్లగుడిపాడు వద్ద సంధికి వెళ్లిన వ్యక్తి హత్యకు గురవ్వటం పల్నాటి యుద్ధానికి దారితీసిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. కులమతాలకు అతీతంగా అలనాడు బ్రహ్మనాయుడు సమ సమాజ స్థాపనకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేయటమే కాకుండా దళితుడైన కన్నమదాసును దత్తపుత్రునిగా స్వీకరించి ఒక వీరునిగా తయారుచేసిన ఘనత బ్రహ్మనాయుడుకే దక్కింది. ఇది జీర్ణించుకోలేని నాయకురాలు నాగమ్మ గురజాల, మాచర్ల రాజ్యాల మధ్య విద్వేషాలను పెంచినట్లు చెబుతారు. ఉత్సవాల ద్వారా అలనాటి యుద్ధ ఘట్టాలను కళ్లకు కట్టినట్లు వీరచారవంతులు ప్రదర్శిస్తారు. ప్రతి ఏటా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వీరచారవంతులు కార్తీక అమావాస్య రోజున రణక్షేత్రమైన కార్యమపూడి చేరుకొని ఉత్సావాలు చేస్తారు.


బ్రహ్మనాయుడు, నాగమ్మ విగ్రహాలు

ఎమ్మెల్యే ప్రవీణ్‌కు వాట్సప్ ద్వారా మరోసారి వినతి

ప్రజాశక్తి - అమరావతి



ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు పేర్కొన్నారు. ఈనెల 8న అమరావతిలో ఎమ్మెల్యే ప్రజాదర్బారు నిర్వహించగా భారీ ఇసుక లారీలపై తాము విన్నవించామని, వాటిని ఊరు బయట రింగ్ రోడ్డు ద్వారా వెళ్లేలా చూడాలని కోరామని, ఇప్పటికి 11 రోజులైనా సమస్య అంతే ఉందని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యేకు మరోసారి వినతిపత్రాన్ని వాట్సప్ ద్వారా పంపించినట్లు తెలిపారు.

విద్యార్థులు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

ప్రజాశక్తి - రెంటచింతల

విద్యార్థులకు ఉచితంగా ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి ఈనె 26 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంఇఒ-2 శివనాగేశ్వరరావు తెలిపారు. పాఠశాలల్లో సిగ్నల్స్ రాకపోవడం వల్ల పాలువాయిలోని సచివాలయం, రెంటచింతల 2 సచివాలయాల్లో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేశామని, 1600 మంది బాలబాలికలు ఇంకా ఆధార్ అప్డేట్ చేయించుకోలేదని, వీరంతా చేయించుకోవాలని కోరారు.



అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. మునిసిపల్ కౌన్సిల్ హాల్ అధికారులతో ఆయన సోమవారం సమీక్షించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ పెట్టించాలని సూచించారు. ప్రజా సమస్యలపై వచ్చే వినతుల విషయంలో జవాబుదారీతనంలో వ్యవహరించాలని, ధ్రువపత్రాల కోసం వచ్చేవారిని పదేపదే తిప్పకుండా సకాలంలో జారీ చేయాలని చెప్పారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

కబడ్డీ రాష్ట్ర జట్లకు 'వశిష్ట' విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జట్లను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధికారులు ప్రకటించారు. వినుకొండలో ఇటీవల జరిగిన కబడ్డీ అండర్-19 అంతర్ జిల్లాల పోటీల్లో ప్రతిభ చూపిన నరసరావుపేట వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ తెలిపారు. బాలికల విభాగంలో డి.శ్రావణి, బాలుర విభాగంలో జి.జ్ఞాన కుమార్ ఎంపికయ్యారని, త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు ఆంధ్రప్రదేశ్ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల చైర్మన్‌లు మద్దుల కోటేశ్వరరావు, నర్రా శేషగిరిరావు, డైరెక్టర్లు నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదన రాజారావు, ప్రిన్సిపల్ శివనాగేశ్వరరావు, పీడీ వై.సురేష్ అభినందించారు.





ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తిరుపతిలో వచ్చే నెల 12, 13, 14 తేదీల్లో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయి కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పోస్టర్‌ను నరసరావుపేటలో ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ షేక్ మస్తాన్‌షరీఫ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని, మెనూను సక్రమంగా అమలు చేయాలని, మెస్‌ఛార్జీలు పెంచాలని, కాస్మొటిక్ ఛార్జీలు ఇవ్వాలని కోరారు. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ 55 ఏళ్లుగా విద్యార్థుల కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు చేసిందని చెప్పారు. దేశం కోసం ఎటువంటి త్యాగాలకైనా వెనుకాడని నాయకులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందన్నారు. విశ్రాంత హెచ్ఎం కట్టా కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంతో ప్రాంతీయ భాషలను నిర్వీర్యమవుతున్నాయని, శాస్త్రీయ విద్య దూరమవుతోందని చెప్పారు. కార్పొరేట్ విద్యారంగాన్ని బలపరుస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని బలహీనపరిచే విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తోందని, మహాసభ జయప్రదానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా గర్ల్స్ కన్వీనర్ కె.నవిత, నాయకులు పవన్, రాధా పాల్గొన్నారు.



రేపు భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నరసరావుపేట : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలుకు అడ్డంకిగా ఉన్న మెమో 1214ను రద్దు చేయాలని భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని గాంధీ పార్కుల వద్ద గురువారం ధర్నా జయప్రదం కోసం పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లోని కార్మికుల అడ్డా వద్ద కరపత్రాలను పంచుతూ మంగళవారం ప్రచారం చేశారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలను పునరుద్ధరించకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదన్నారు. సంక్షేమ పథకాలు అమలు కాక పల్నాడు జిల్లాలో వెయ్యి కార్మిక కుటుంబాలు రూ.9 కోట్ల క్లైమ్‌లు అందక అవస్థలు పడుతున్నాయని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కె.సురేష్, కృష్ణయ్య, ఎస్.శివఅప్పారావు, చిన్ని, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తేమ శాతంతో నిమిత్తం లేకుండా పత్తిని కొనాలి


కొనుగోలు కేంద్రంలో పత్తిని పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తేమ శాతంతో నిమిత్తం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పి.మహేష్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లిలోని శ్రీ లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని కౌలురైతు సంఘం నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో కూడా సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. రైతుల పూర్తి వివరాలు వ్యవసాయ శాఖ కపాస్, కిసాన్ యాప్‌లో అప్‌డేట్ చేయకపోవడం వల్ల స్లాట్ బుక్ అవ్వక రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. యాప్ అమలు చేయడం వల్ల రోజువారి కొనుగోలు చేసిన తర్వాత ఎక్కువ రైతులొస్తే మరుసటి రోజు సిసిఐ కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తోందని చెప్పారు. ఎకరానికి 10 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పత్తి తుపాను ప్రభావంతో రెండు నుంచి నాలుగు క్వింటాళ్లకు పడిపోయిందని, ఇది కూడా తడిసి అమ్ముకోలేకపోతున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా పత్తి రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యారని, తుపాను వల్ల నష్టపోయిన పంటలకు సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నా ఇంకా ఇవ్వలేదని, పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో రైతులు ఎం.రామారావు, బ్రహ్మయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మందకొడిగా కొనుగోళ్లు

సిసిఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్ముకోవాలంటే రైతులకు నిబంధనలు గుదిబండగా మారుతున్నాయి. ఒక పక్క కిసాన్ కసాక్ యాప్‌లో స్లాట్ బుకింగ్, మరోపక్క తేమ శాతం ఎక్కువగా ఉండటంతో పంటకు సరై ధర రావడం లేదు. దీనితోపాటు రవాణా ఖర్చులు అధికంగా ఉండటంతో పత్తి రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. దళారులు రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు సిసిఐకు విక్రయిస్తున్నట్లు సమాచారం. స్థానిక కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 26 మంది రైతుల నుండి 660 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. కనిష్ఠంగా రూ.7780, గరిష్టంగా రూ.7970 వరకు దక్కింది. వాస్తవంగా పత్తికి మద్దతు ధర క్వింటాళ్‌కు రూ.8110గా ప్రభుత్వం నిర్ణయించింది.

మత్తు పదార్థాల జోలికి వెళ్లద్దు

విద్యార్థులు, యువతకు ఐజి ఆకే రవికృష్ణ సూచన - విట్ కళాశాలలో సంకల్పం యాప్ ప్రారంభం


ప్రతిజ్ఞ చేయిస్తున్న విట్ విద్యార్థులు, పోలీసులు తదితరులు


ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐజి ఆకె రవికృష్ణ, ఎస్‌పి వకుల్ జిందాల్ తదితరులు

ప్రజాశకి - తుళ్లూరు

యువత, విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని ఈగల్ టీమ్ ఐ.జి. ఆకే రవికృష్ణ కోరారు. రాజధానిలోని విట్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన 'సంకల్పం' పేరుతో అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. యూనివర్సిటీలో ఈగల్ టీం సంకల్పం డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక దష్టి సారించామన్నారు. ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో కూడా విస్తృత అవగాహన కార్యక్రమాలతో పాటు తనిఖీలు చేపడుతున్నారు. ఈ ప్రయాణంలో మేము ఎంతోమంది మాదక ద్రవ్యాలకు గురై పోలీస్ కేసులలో పట్టుబడి జైలు జీవితం గడుపుతున్న వారిని కలిశామని వీరిలాగా మిగతా వారు ఎవ్వరూ మాదక ద్రవ్యాల కేసుల్లో భాగస్వామ్యం కావద్దన్నారు. చదువు కుంటున్న వారు, చదువు పూర్తయి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారు ఎంతో అప్రత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు వమ్ముచేయరాదన్నారు. డగ్స్ చాలా భయంకరమైనవన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత పనిచేయాలన్నారు. మాదక ద్రవ్య రహిత జిల్లాగా మారుస్తామని యువత మాదక ద్రవ్యాల బారీన పడకుండా భవిష్యత్ తరాలను కాపాడేందుకు ఇప్పటి నుంచే కృషి చేస్తామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలు, దుష్ప్రభావాల గురించి పలు రకాల ఆడియో, వీడియోలను ప్రదర్శించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల కేసులో పట్టుబడితే 20 సంవత్సరాల జైలుశిక్ష ఉంటుందని చెప్పారు. మాదక ద్రవ్యాల కేసులను పోలీసులు ఎంతో తీవ్రమైనవిగా పరిగణించి, వాటిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఒక్కసారి మాదక ద్రవ్యాల కేసు నమోదైతే,జీవితం మొత్తం ఆ రికార్డు అంతే ఉంటుందని, ఉద్యోగజీవితానికి కూడా ముప్పని చెప్పారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రూపొందించిన ప్రతిజ్ఞను అదనపు ఎస్‌పి ఎ.హనుమంత్ ప్రతిజ్ఞ పత్రాన్ని చదివి విన్పించగా పోలీసు అధికారులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలు, డ్రగ్స్ కు లోనయ్యే విధానాల గురించి విద్యార్థులు రూపొందించిన నాటికలు అలరించాయి. విట్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అరుల్ మౌళీ వర్మన్, రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర తదితరులు ప్రసంగించారు.


సామాగ్రి వివరాలను కలెక్టర్ అందిస్తున్న కిర్లోస్కర్ ప్రతినిధులు

సిఎస్‌ఆర్ క్రింద పాఠశాలలకు రూ.33 లక్షల సామగ్రి

ప్రజాశక్తి-గుంటూరు

మంగళగిరి మండలంలోని 13 పాఠశాలలకు రూ.33 లక్షల విలువైన సామగ్రిని టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్రింద అందించింది. ఈ సామగ్రిలో ఫర్నిచర్, క్రీడా సామగ్రి, వంట సామగ్రి ఉన్నాయి. మొత్తం 13 పాఠశాలల్లో ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల (ఎం.పి.యు.పి), ఐదు మున్సిపల్ ఉన్నత పాఠశాలలు, రెండు మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమక్షంలో కంపెనీ ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుకకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. మరిన్ని మంచి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని, సంక్షేమ వసతి గృహాల్లో కనీస అవసరాలు కల్పనలో భాగస్వామ్యం కావాలని కోరారు. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ హెడ్ బి.నిఖిల్, సిఎస్ఆర్ మేనేజర్ సొప్ప ఈశ్వరరావు, పృద్వి టయోటా ఎండి ప్రద్వి మలెంపాటి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

దాసుల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అంకిరెడ్డిపాలెం దాసుల కాలనీలో తక్షణం మౌలిక వసతులైన డ్రైన్లు, నీటి సరఫరాకి బోర్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు కమిషనర్ మంగళవారం కానీలోని పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా మౌలిక వసతుల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అందులో ప్రధానంగా డ్రైనేజి, త్రాగునీటి సరఫరాలకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామన్నారు. దాసుల కాలనీలో డ్రైన్ల నిర్మాణంకు, నీటి సరఫరాకు బోర్‌ల ఏర్పాటుకు రెండ్రోజుల్లో ప్రతిపాదనలు పూర్తిచేసి పనులు జరిగేలా చూడాలని డిఈఈ సతీష్‌ని ఆదేశించారు. సమస్యలపై ప్రజలు అందించే ఫిర్యాదులు, ఆర్జీలను కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాదకద్రవ్యాలపై జెకెసి కాలేజీలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

యువత మత్తు, మాదక ద్రవ్యాలు భారీన పడకుండా ఉండాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి, దివ్యాంగుల శాఖ ఇన్‌ఛార్జ్ సహాయ సంచాలకులు డి.దుర్గాభాయి పిలుపునిచ్చారు. యువత దేశ సంపద అని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి చెప్పారు. 'నషా ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం జె.కె.సి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాబాయి మాట్లాడుతూ యువతను కాపాడు కోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. మత్తు, మాదక ద్రవ్యాలపై వారి దష్టి పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ కళాశాలలు, ఇతర విద్యా సంస్థలలో మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చూడాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవుతుందని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు పనిచేసే స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరూ సమైక్యంగా పనిచేసి సమాజంలో మాదక ద్రవ్యాలను రూపుమాపుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు.అనంతరం 'నషా ముక్త భారత్ అభియాన్' ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే కమర్షియల్ ట్యాప్ కనెక్షన్లు తొలగిస్తాం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి మీటర్లు కలిగిన కమర్షియల్ సంస్థలు, అపార్ట్‌మెంట్ వాసులు రానున్న 3 రోజుల్లో బకాయిలు చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్లు తొలగిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలో జిఎంసి త్రాగునీటి మీటర్లు ఉన్న కమర్షియల్ సంస్థలు, అపార్ట్మెంట్ వాసులు నిర్దేశిత మీటర్ చార్జీలు చెల్లించట్లేదని, ఇప్పటికే షుమారు రూ.29 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. వాటిని మూడ్రోజుల్లో చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్‌లు తొలగిస్తామని తెలిపారు. ఇప్పటికే వార్డుల వారీగా సచివాలయ కార్యదర్శుల ద్వారా పలుమార్లు బకాయిలు చెల్లించాలని తెలియచేసినా స్పందిచక పోవడం వలన ట్యాప్‌లను డిస్ కనెక్షన్ చేయాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న అజయ్ కుమార్

భూసేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలి

పేదలకు అండగా ఉంటాం :రైతు, కౌలురైతు సంఘాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

రైల్వే భూ సేకరణలో ఇల్లు కోల్పోతున్న మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన పేదలుకు అండగా ఉంటామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోట్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం మేడికొండూరు మండలం తహశీల్దార్ రాఘవతో రైల్వే భూ సేకరణలో కింద ఇల్లు కోల్పోతున్న సిరిపురం గ్రామానికి చెందిన పేదలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్, మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నివాసం కోల్పోతున్న పేదలకు తగినట్లుగా పూర్తిస్థాయి న్యాయం జరగటానికి తోడ్పడాలని అన్నారు. స్థలంతో పాటు, పక్కా ఇల్లు నిర్మించడంతోపాటు, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. రోజువారి కూలీ చేసుకునే పేదవారిని రైల్వే భూ సేకరణ పేరుతో భయభ్రాంతులకు గురి చేయొద్దని అన్నారు. స్థానిక గ్రామస్థాయి అధికారులు పేదలను భయ పెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ సందర్భంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులు మాట్లాడుతూ ఇల్లు కోల్పోతే ప్రత్యామ్నాయంగా మాకు ఎటువంటి స్థలాలు, ఇళ్ల లేవని తెలిపారు. స్థలం ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించిన తర్వాతనే మా ఇల్లు తొలగించాలని తాహశీల్దార్‌కు బాధితులు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పి.సురేషు, శివబాబు, మరియు దాసు,రాణి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతన్న ఎన్ శివాజి

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 21 సవరణ, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రత్తిపాడు బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా చూస్తున్నారని ఇది సరైన కాదన్నారు. పెట్రోల్ డీజిల్ పై విపరీతమైన టాక్స్ లు వేస్తూ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గట్లేదు అన్నారు. పెట్రోల్ డీజిల్ కు చెల్లించే దానిలో సగం పైగా టాక్స్ లకే కట్టాల్సి వస్తుంది అన్నారు. వీటికి తోడు స్పేర్ పార్ట్స్ పై 18శాతం జీఎస్టీ విధించటం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహన చట్ట సవరణ చేసి చిన్న చిన్న ప్రమాదాలకు కూడా డ్రైవర్ ను బాధితులుగా చేస్తూ పెద్ద పెద్ద శిక్షలు విధించే విధంగా భారత న్యాయ సమేత 106 (1), (2) చట్టాలను తీసుకువచ్చింది అన్నారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు ఓలా, ఊబర్, రాపిడోలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ యాప్ తీసుకొస్తామని ప్రకటించిందని హామీలు అమలు దిశగా ప్రభుత్వాలు చర్యలు ఉండాలన్నారు. పట్టణ మండల కేంద్రాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కే ఆదినారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కే కుమార్, మహేంద్ర, మార్క్స్, శివ, మంజునాథ్,రవి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

350వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన నష్టపరిహారం కోసం ఏ సి సి సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 350 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకులు కే స్టీవెన్, బి అంకయ్య, రహీమ్తుల్లా,బి సూర్యప్రకాష్, వైసాంబ శివరావు ప్రారంభించారు. దీక్షల్లో మహిళలు షైక్. ఇమాంభి, వై. రమాదేవి, మల్లెశివకుమారి, ఈధులముడిశారమ్మా,దర్శినాగ మల్లీశ్వరి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరావు, డి నాగేశ్వరావు, గురవయ్య, ఆశీర్వాదం, పిచియ్య, ఇశ్రాయిల్,హగ్గయ్య,ఆరిఫ్, మహిళలు శారదా, సువర్ణ, రిబ్కా, దుర్గాభవాని, లక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ప్రచారం

ప్రజాశక్తి- తాడేపల్లి

సిఐటియు గుంటూరు జిల్లా 11వ మహాసభను జయప్రదం చేయాలని మంగళవారం ఉండవల్లి సెంటర్లోని భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద మహాసభల ప్రచార కార్యక్రమాన్ని సిఐటియు తాడేపల్లి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ తాడేపల్లి గడ్డమీద తొలిసారిగా జరుగుతున్న సిఐటియు గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయటం కోసం భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. నవంబర్ 23వ తేదీన జరిగే బహిరంగ సభకు కుటుంబాలతో సహా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నారిన నాగేశ్వరరావు.పట్టణ కార్యదర్శి కోట బాబురావు. సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు. కాసిం తదితరులు పాల్గొన్నారు. కృష్ణానగర్ మచ్చుర్ పాయింట్ వద్ద సిఐటియు గుంటూరు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాడేపల్లి గౌరవాధ్యక్షులు బూరగ వెంకటేశ్వరు ప్రసంగించారు. కార్యక్రమంలో కొండయ్య, రాంబాబు, సీమోను, విమల, రమణ, శశికళ,వర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : నిరంతరం శ్రామికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పనిచేస్తున్న సిఐటియు గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని , సిఐటియు తాడేపల్లి మండల కన్వీనర్ పల్లె కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో పారిశుధ్య కార్మికులను కలిసి , జిల్లా మహాసభకు తరలి రావాలని కోరారు. అంగన్వాడీ ల 42 రోజుల సమ్మె పోరాట ఫలితంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటి సాధించుకో గలిగారని అన్నారు. పారిశుధ్య కార్మికులను ఆప్కాస్ లోనే కొనసాగించాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఓ వెంకటేశ్వరరావు, అంకమ్మ, శ్రీను తదితర పాల్గొన్నారు.



షేక్ కరీముల్లాను సన్మానిస్తున్న సొసైటీ అధ్యక్షులు,తదితరులు

కరీముల్లాకు నంది ఎక్స్ లెన్స్ అవార్డు ప్రధానం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు షేక్ కరీ ముల్లా నంది ఎక్సలెన్స్ అవార్డు పురస్కారానికి ఎంపికయ్యా రు. కరీముల్లాకు వివిధ పత్రికల్లో అపార అనుభవం ఉంది. సమాచారం తెలుసు కున్న తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బోయిని స్వరూప కరీముల్లాను, నంది ఎక్సలెన్స్ అవార్డ్స్ ఎంపిక చేశారు. హన్మకొండ పట్టణంలోని వారాహి హోటల్‌లో జరిగిన నందిపురస్కార మహోత్సవం 2025 వేడుకలలో కరీముల్లాకు అవార్డును ప్రధానం చేశారు. నంది అవార్డుతో పాటు రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ మెమొంటో, మెడల్, ప్రశంస పత్రాన్ని అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు బోయిని స్వరూప, పలు వురు పాత్రికేయులు కరీముల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు వీర మాచినేని సుభాష్ చంద్రబోస్ జ్ఞాపకార్థం కస్తూరిబా బాలికల విద్యాలయానికి రూ.15,000 విలువగల ఐరన్ సెల్ఫ్ (ఇనుప బీరువా) ను ప్రస్తుత రోటరీ క్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్య ప్రసాద్ ద్వారా రోటరీ క్లబ్‌ఆఫ్ మాచర్ల సభ్యులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 3150 డిసీజెస్ అండ్ ప్రివెన్షన్ చైర్మన్ కొండవీటి రామకోటయ్య క్లబ్ సెక్రటరీ ఆలేటి కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ ఎలక్ట్ పటాన్ నాగుర్‌వలి, రోటరీ సీనియర్ సభ్యులు ఇక్కుర్తి శంకర్, కేపీ సిద్ధం రాజు, చెరుకూరి నరసింహారావు, డాక్టర్ మూడవత్ దశరథ్ చౌహన్, పందిరి నరసిం హారావు, రామసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయిని కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పలు చోట్ల అన్నదానం

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

రెంటపాళ్ల గ్రామానికి చెందిన కట్టెకోట శ్రీనివాసరావు మనవరాలు ఖ్యాతి అక్షర పుట్టినరోజు సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని మొల్లమాంబ వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం చేశారు. అతిథిగా విచ్చేసిన ఎస్ఐ అమీనుద్దీన్ మాట్లాడుతూ కుటుంబంలోని పిల్లల పుట్టినరోజులు ఇటు వంటి చోట్ల జరుపుకోవడం వలన పిల్లల్లో కూడా చిన్న ప్పటి నుండి సేవాభావం, క్రమశిక్షణ అలవడుతాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి టి. భావనారా యణ, పల్నాడు జిల్లా జెవివి అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, మారిశెట్టి వీరాంజనేయులు, పి.చిన్న వీరయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. భువనగిరి సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం సభ్యుల సహాయ సహకారాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, తిరు వాయి పాటి శేషయ్య, గుడిపాటి సాంబశివరావు, ఎం.వి. శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడులోని పమిడాల తిరుపతయ్య గృహంలో జరిగిన కార్యక్రమంలో ఆహారం మిగలడంతో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావుకు పమిడాల రత్న బాబు సమాచారం అందజేశారు. సాంబశివరావు ఫంక్షన్ వద్ద కు వెళ్లి మిగిలిన ఆహారాన్ని ఆటోలో తీసుకెళ్లి మండలంలోని 75 తాళ్లూరు శాంతికాలనీలో పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త,మాజీ ఎంపీటీసీ జి.శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్, బెన్నిబాబు, షేక్ మహబూబ్ సుభాని, సయ్యద్ ఖాదర్‌బాష ఉన్నారు.

ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి : కలెక్టర్



సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాను పచ్చదనంతో నింపి హరిత పల్నాడును ఆవిష్కృతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. వనం-మనం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నరసరావు పేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, ఇతర కార్యాల యాలు, ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని సాధించిన లక్ష్యాలుపై నివేదికివ్వాలని ఆదేశించారు. ఉపాధి హామీలో మొక్కలు నాటుటకు కార్యాచరణ రూపొందించా లన్నారు. 2024-2025లో సామాజిక అటవీ శాఖ, ఉపాధి హామీ, క్యాంప, 09 ఎంపీ స్కీం ల ద్వారా పెంచిన మొక్కల నర్సరీ వారీగా సమీక్షించారు. 2025-2026 నుండి 2029-2030 వరకు 5 ఏళ్ల పాటు నర్సరీ పెంచుటకు అటవీ, ఉద్యాన, సెరీ, డ్వామా, ఐటీసి, పాఠశాలలు, ఎన్జీఓలు ఇతర ఏజెన్సీల ద్వారా మొక్కల సంరక్షణకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ, సిబ్బంది కె.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

డిఎల్‌సి కమిటీ సభ్యులను త్వరగా నియమించాలి

అటవీ హక్కుల చట్టం, 2006 సంబంధిత నిబం ధనలు 2007 ప్రకారం, షెడ్యూల్డ్ తెగల హక్కుదారులైన అచ్చంపేట మండలం, తాడువాయి గ్రామం 7 లబ్ధిదారులు, బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 1 లబ్ధిదారుకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ (డిఎల్‌సి) సమావేశం జిల్లా గిరిజన సంక్షేమ-సాధికారిత అధికారి డి.అమర సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగింది. చైర్మన్ హోదాలో కలెక్టర్ మాట్లాడుతూ సభ్యుల నియామకం 2023 నుండి పెండింగ్‌లో ఉందని, తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. పల్నాడు జిల్లా అటవీ శాఖాధి కారి కృష్ణప్రియ మాట్లాడుతూ గత డిఎల్‌సి సమా వేశంలో దరఖాస్తుదారుల హక్కుల పరిశీలనకు సంబంధిం చిన అంశాలపై ప్రాథమిక పరిశీలన పూర్తయ్యిందని, అవసరమైన అదనపు తనిఖీలు ఆర్ఒఎఫ్ఆర్ చట్టం 2006 యొక్క 12ఎ(6), 2007 మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. సత్తెనపల్లి ఆర్డీఓ రమణ కాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బకాయిలు, క్లెయిములను 15 రోజుల్లో పూర్తి చేయాలి

డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు సంబంధించి అన్ని బకాయిలు, క్లెయిమ్‌లను 15 రోజుల్లో పూర్తి చేసి తనకు నివేదించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ విభాగంలో డిఇఓ, ఇఒల ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. నరసరావుపేట, సత్తెనపల్లి, చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్‌లను ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌పై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

మక్కా మృతులకు సంతాపం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పవిత్రమైన మక్కాయాత్ర ప్రమాదంలో ఉమ్రాయాత్ర కు వెళ్లిన 45 మంది హైదరాబాదీయులు సజీవ దహనం కావడం దురదృష్టకరమని గురజాల శాసన సభ్యులు యర పతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఈ సంద ర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ ఒక డ్రైవర్ చేసిన తప్పిదం వల్ల విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం అంటే ఇది అంతులేని విషాదం అని తెలిపారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా మక్కా దర్శనం చేసుకుని, అల్లాహ్‌ని ప్రార్థించి అందరూ బాగుం డాలని కోరుకుంటారనీ, అయితే ఇటీవల ఇంతటి దుర్ఘటన జరగ లేదని అన్నారు.

మిరప సమగ్ర సస్యరక్షణ చర్యలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని కాశిపాడు గ్రామంలో మిరప సాగులో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతు శిక్షణ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా డాట్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ మాట్లా డుతూ మిరపలో రసం పీల్చే పురుగులైన నల్ల తామర పురుగు, తెల్ల దోమ, నల్లి, పేను బంక నివారణకు రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఉద్యా న అధికారి ఎన్.సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మిరపపూత, పిందెదశలో ఉన్నం దున సూక్ష్మ పోషక మిశ్రమమైన ఫార్ములా 4ను, పొటాషియం నైట్రేట్‌ను ఐదు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలన్నారు ఎకరానికి 20 చొప్పు న పసుపురంగు నీలిరంగు జిగురు అట్టలు పెట్టుకోవాలని సూచించారు పురుగు ఉధృతి గమనించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యాన అధికారి ఎన్. సురేష్, గ్రామఉద్యాన సహాయకుడు సాయి, మిరప రైతులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి నుంచి సత్తెన పల్లి వెళ్లే రోడ్డు భారీ వాహనాలు తిరగ టం వల్ల అంతా గుంతల మ యంగా మారింది. నాయ కులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ల డంతో ప్రజలకు ఇబ్బంది కలుగు తుందని రోడ్డు మరమ్మత్తులు ప్రారంభిం చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చేపట్టిన రోడ్డు మరమ్మతులు

పాఠశాల నూతన గది ప్రారంభం

ప్రజాశక్తి-దాచేపల్లి

మాదినపాడు రోడ్డులోని ఎస్.సి ప్రాథమిక పాఠశాల లో హెచ్‌యం గదికి వారధి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తగరం ఆనంద్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు సుంకు సత్య సాయి ప్రకాష్, సుంకు శ్రీలత సహకారంతో రూ.లక్షా 33 వేలతో హెచ్‌యం గది, బీరువా, కుర్చీలు, బల్లా పాఠశాల లో మట్టి లెవల్, చెట్లు నాటించారు. మంగళవారం మండల విద్యాశాఖధికారులు శ్రీనివాసరెడ్డి, పినాకపాణి రిబ్బన్ కట్ చేసి హెచ్‌యం గదిని ప్రారంభిం చారు. ఎంఈఓలు మాట్లాడుతు వారధి ఫౌండేషన్ పాఠ శాల అభివృద్ధికి కృషి చేయడం ఆనందకరమని అన్నారు. యుటియఫ్ నేతలు వి.నాగేశ్వరరావు, యన్.యేషయ్య, షేక్‌మస్తాన్‌వలి, నాగుల్‌మీరా, విజయ్, మోజేష్, రత్న కుమారి, శాంతి, స్వరూపాదేవి పాల్గొన్నారు.

60 అడుగుల రోడ్డు విస్తరణ ఆపాలని క్యాండిల్స్ ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

తెనాలి రోడ్డు విస్తరణతో జీవనోపాధి కోల్పోయి, పూర్తిగా నిరాశ్రయులయ్యే పరిస్థితులు నెలకొనడంతో సోమవారం మిద్దె సెంటర్‌లోని బాలగణపతిస్వామి ఆలయం నుంచి కొత్త బాప్టిస్ట్ చర్చి వరకు తెనాలి రోడ్డు నివాసితులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చేనేత వ్యాపారులు, కార్మికులు, చిరు వ్యాపారస్తులు, అద్దెదారులు పాల్గొన్నారు. అనంతరం తెనాలి రోడ్డు బాధితులు మీడియాతో మాట్లాడుతూ మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కానీ మమ్మల్ని సంప్రదించకుండా, ప్రజాభిప్రాయం సేకరించకుండా గెజెట్ తీసుకురావడం తీవ్ర అన్యాయమని అన్నారు. ఇది ప్రజా వ్యతిరేక నిర్ణయమని, కాబట్టి గెజెట్ ను వెంటనే రద్దు చెయ్యాలని కోరారు. తెనాలి రోడ్డును 60 అడుగులుగా విస్తరణ చేస్తే వందలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతాయని తెలిపారు. చేనేత పరిశ్రమ దెబ్బతింటుందని, చిరువ్యాపారాలకు అనుబంధంగా పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారని, అనేక మలుపులతో కూడిన తెనాలి రోడ్డు 60 అడుగుల విస్తరణకు అనుకూలం కాదని అన్నారు. తెనాలి రోడ్డును వన్‌వేగా చేసి, జాతీయ రహదారిని నేరుగా కలిపే ప్రత్యామ్నాయ మార్గాలను అభి వృద్ధి చెయ్యాలని కోరారు.తెనాలి రోడ్డు చేనేత వ్యాపార పరిరక్షణ, విస్తరణ బాధితుల సంఘం కన్వీనర్ జొన్నాదుల గురు మోహన రావు మాట్లాడుతూ తెనాలి రోడ్డుకు ఇరు వైపులా జీవనం సాగిస్తున్న వందలాది కుటుంబాలను దృష్టి లో ఉంచుకుని ఈ సమస్యను పరిష్కరించడానికి మంగళ గిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ కృషి చేయాలని కోరారు.



క్యాండిల్స్ ర్యాలీలో తెనాలి రోడ్డు విస్తరణ బాధితులు



విద్యార్థులకు ప్లేట్లు అందజేసిన పద్మజ కళ్యాణి

భోజనం ప్లేట్లు బహూకరణ

ప్రజాశక్తి - చేబ్రోలు

తను పనిచేస్తున్న పాఠశాలలో 60 భోజనం ప్లేట్లను ఉపాధ్యాయురాలు ఎస్ పద్మజ కళ్యాణి బహుకరిచారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు కొరతగా ఉన్న భోజనం ప్లేట్లను కళ్యాణి తన సొంత ఖర్చులతో అందించటం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి-2 అన్నారు. మంగళవారం పాఠశాల తనిఖీలో భాగంగా పాఠశాలకు వచ్చిన ఎంఈఓ ఆర్.సుబ్బా రావు విద్యార్థులకు భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన పాఠశాల రిజిస్టర్లు, అసెస్మెంట్ పుస్తకాలు, ఉపాధ్యాయుల హ్యాండ్ పుస్తకాలను పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయులు కె శంకర్, ఎంఉమ, ఎస్ కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

వి జె డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ఉచిత కంటి శిబిరం ఆత్మకూరు గ్రామంలో జరిగింది. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్, ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు,వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఆప్తమా లాజిస్ట్ గోలి పుష్పాకర్‌తో కూడిన వైద్యబృందం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. కంటి ఆరో గ్యంపై అవగాహన కల్పించడమే శిబిరం ముఖ్య ఉద్దేశ్యం అని ప్రోగ్రాం అధికారులు శిఖా శంకర్, గోచి పాత సురేష్ బాబు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 100 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స సూచించబడింది.కంటి ఆరోగ్యం పై అవగాహన సెషన్లు, ఆరోగ్య పరిరక్షణ కోసం పాటించాల్సిన నియమాల గురించి వివరించారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో పొనుగుపాడు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి అనేకమంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చారు. శుక్లం ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచిత రవాణా భోజన వసతి సదుపాయం హాస్పిటల్ వారు ఏర్పాటు చేశారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినందుకు డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ హాస్పిటల్స్ సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు.

సాంకేతిక వ్యవసాయంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో మంగళవారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిజిటల్ అగ్రికల్చర్ నుండి వచ్చిన ప్రాజెక్టు మేనేజర్ యూనిట్స్ ఢిల్లీ నుండి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడానికి వచ్చిన అనుస్మన్, శుభమ్, చిరంజీవి నంబూరులోని పొలాలను, కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రికల్చర్ యాపులను రైతులతో కలిసి పరిశీలించారు. డిజిటల్ అగ్రికల్చర్‌కి సంబంధించిన ఏపీ ఎయిమ్స్ యాప్, వినియోగించే విధానం గురించి రైతులకు డిజిటల్ అగ్రికల్చర్ గురించి వివరించారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్ అరవింద్,నంబూరు గ్రామ రైతులు మరియు స్థానిక వ్యవసాయ అధికారి కె.రమణకుమార్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

రావిపాడు, జిజి పాలెంలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని రావిపాడు, జిజి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ఎం. గంగాదేవి ఆత్మ శిక్షణా కార్య క్రమాన్ని రైతులకు రబి పంటలలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. నూతన శనగ పంట రకాలు వాటిలో దిగుబడి గురించి రైతులకు తెలియజేశారు. రైతులుకు మొక్కజొన్న, మిరప పంటల్లో వచ్చే తెగుళ్ల గురించి నివారణ మార్గాలను గురించి తెలియపరిచారు. తదనంతరం ప్రత్తి పొలాలను సందర్శించి ముంతా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాల వలన కొన్ని పొలాల్లో గులాబీ రంగు పురుగు ఆశించిందనీ, దీని నివారణకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు ట్రాప్స్ పెట్టుకోవడం వేప సంబంధిత మందులను పిచికారి చేస్తే పురుగు ఉధీతి తగ్గుతుందని తెలిపారు. సీఎం యాప్ నందు రైతులు పత్తిని మద్దతు ధర 8110 అమ్ముకోవాలంటే రైతు సేవా కేంద్రంలో విఏఏ ల దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు మండలం దొప్పలపూడి, మన్నవ గ్రామాల్లో వ్యవసాయ శాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పొన్నూరు మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రైతులకు ప్రస్తుతంవరి పైరు కోత దశలో వున్న రైతులు హార్వెస్టర్ ద్వారా కోయించి ధాన్యం ఎండబెట్టి 17శాతం (తేమ వచ్చేవరకు) రైతు సేవ కేంద్రవ ద్వారా అమ్ముకోవచ్చని తెలిపారు. రైతులు రైతు సేవ కేంద్రమును సందర్శించి పేర్లను నమోదు చేసుకోవాలని ఏవో తెలిపారు. ఆత్మ పథకం కింద రబీ పంటలలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్న పైరులో తొలి దశ నుండి కత్తెర పురుగును నివారించే చర్యలు, అపరాలలో పూతలో పురుగు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి గ్రేడ్-1 ఐ.శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు పూజ శ్రీ, కే పవన్, ఎంపీఈఓ సురేష్ బాబు రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థుల చేత టొబాకో, డ్రగ్స్‌కి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యస నం సమాజాన్ని మెల్లగా నాశనం చేస్తోంది అని, ఇది వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, కుటుంబాలు, గ్రామాలు, పట్ట ణాలు, దేశం మొత్తాన్నే ప్రభావితం చేస్తోందన్నారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" లక్ష్యం డ్రగ్స్‌లేని, ఆరోగ్యకరమైన భారత దేశాన్ని నిర్మించడం. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో విద్యా సంస్థలు, యువజన సంస్థలు మహిళా సంఘాల పాత్ర అత్యంత ముఖ్యమైనది అన్నారు. ప్రతి పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, యువతలో చైతన్యం రేకెత్తించి, డ్రగ్స్ నుండి దూరంగా ఉంటూసాంప్రదాయ విలువలను నిలబెట్టుకుందా మని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు ఆర్ట్ టీచర్స్ ఎ వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని మహిళా గ్రంథాలయంలో నిర్వహి స్తున్న జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో మున్సిపల్ కమిషనర్ జే. రామఅప్పల నాయుడు పాల్గొని మాట్లాడారు. మార్కులు, ర్యాంకులు అంటూ అటు తల్లిదండ్రులు, ఇటు పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడికి గురిచేస్తున్న తరుణంలో విద్యార్థులు ప్రతి విషయాన్ని అర్థం చేసుకుని చదివితే ఎప్పటికీ మనకి గుర్తుండిపోతుందన్నారు. ప్రముఖుల జీవిత చరిత్రలు, నీతి కథలు చదవటం విద్యార్థులు అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారిణి కె సుజాత , ఇఎల్వి అప్పారావు, గ్రంథలయాభివృద్ధి సంఘం కార్యదర్శి, లక్కరాజు సాయి, ఎ బాలచంద్రమౌళి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు గ్రంధాలయియాధికారి బి అరుణ కుమారి ఆధ్వర్యంలో విద్యార్డులకు స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా, పర్యావరణ పరిశుభ్రత అనే అంశాలపై వ్యాసరచన, గ్రంధాలయాలు వాటి ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అక్షయ విద్యాలయం హిందీ ఉపాధ్యాయులు ఆర్.త్రివేణి, ఏం.మౌనిక మొత్తం 51 మంది విద్యార్డులు పాల్గొన్నారు.



తుళ్లూరులో డ్రాయింగ్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - తుళ్లూరు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత నివ్వా లని స్థానిక శాఖా గ్రంధాలయాధి కారి పి భాగ్యలత అన్నారుమంగళవారం విద్యార్థులకు పర్యావరణం పై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.

గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ..

ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంధాలయ శాఖ కార్యదర్శి వి సుబ్బరత్నమ్మ గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంధాలయ వారోత్సవాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డి శుభాకర్ మాట్లాడుతూ గ్రంధాలయం అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసు కోవాలని కోరారు. అభివృద్ధి కమిటీ సహకారం అందజేస్తుందన్నారు. ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు

రాజ్యాంగ హక్కులను కాపాడాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల

ప్రజాశక్తి-గుంటూరు

రాజ్యాంగం కల్పించిన సంపూర్ణ హక్కులు సాధించేవరకు సీపీఐ పేదల పక్షాన నిలబడి పోరాడుతుందని, వారి ఆత్మగౌరవం కోసం రానున్న రోజుల్లో మరిన్ని అందోళనలు చేపడతామని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, కులగణనతో కూడిన జనగణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు కలక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ధర్నాలో ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, మైనార్టీ, గిరిజన, బలహీన వర్గాల మీద సామాజిక, రాజకీయ దాడులు పెరుగుతున్నాయన్నారు. 2022లో దేశవ్యాప్తంగా దళితులపై 61వేలు దాడులు, గిరిజనులపై 9800 దాడులు జరిగాయన్నారు. బీజేపీ పరోక్షంగా ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తోందని, దళితులు, మైనార్టీల నోరు నొక్కేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ హక్కుల కోసం పేదలను ఐక్యం చేసి పోరాడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి అకిటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మికి నగదు అందజేస్తున్న టిడిపి నాయకులు

బాధిత కుటుంబానికి మంత్రి అండ

ప్రజాశక్తి - దుగ్గిరాల

గత శనివారం మండలంలోని పేరుకలపూడి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కట్టు బట్టలతో బయటపడిన శంగారపాటి లక్ష్మి అనే మహిళ కుటుంబానికి రాష్ట్ర ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు మంత్రి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా స్పందించిన మంత్రి నిత్యావసర వస్తువులతో పాటు రూ.20 వేలను స్థానిక నాయకుల ద్వారా ఆమె కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కనీస వేతన సలహా మండలి డైరెక్టర్ తాళ్ల అశోక్ గోగం నాగేశ్వరావు టీ ఫణి శంకర్ యస్ నాగేశ్వరావు ఎన్ కనకయ్య పాస్టర్ మోహన్ రావు పాల్గొన్నారు.

దివ్యంగులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - పొన్నూరు

అనాథలకు రిలైబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభి నందనీయమని పొన్నూరు ఆర్ఐ రామారావు అన్నారు. స్థానిక నిడుబ్రోలు చెందిన శాంతోమ్ కరుణానిలయంలో ఆశ్రయం పొందుతున్న 200 మంది మానసిక దివ్యంగు లకు మంగళవారం రూ .4 లక్షల విలువగల మూడు నెల లకు సరిపడ నిత్యావసర సరుకులు, రగ్గులు, దుప్పట్లు, ఫ్యాన్లు, గీసిర్లు, దుస్తులు అందజేశారు. అనంతరం రామారావు మాట్లాడుతూ సమాజంలోఆదరణ లేని మానసిక దివ్యంగులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా రిలయ బుల్ ట్రస్ట్ మేనేజంగ్ ట్రస్టీ తుపాకుల రవిను ఘనంగా సత్కరించడం జరిగింది కార్యక్రమంలో సంతోమి కరుణా నిలయం సంస్థ నిర్వాహకులు జాక్ క్లామాకస్, అను తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్‌లక్ష్మణరావు

హిందూ కాలేజి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు : ఇన్ఫోసిస్ ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందిన హిందూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులను మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చెరువు రామకష్ణమూర్తి, డైరెక్టర్ పీఎం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, యశ్వంత్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ

ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఇన్ఫోసిస్‌లో ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇన్ఫోసిస్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 41 మంది బాలికలు ఎంపికై సిస్టం ఇంజినీరింగ్ హోదాలో రూ.4 లక్షల ప్యాకేజితో నియమించబడ్డారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. మంగళవారం ఉద్యోగాలు పొంది విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సిహెచ్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

జిల్లా గ్రంథాలయంలో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్రం గ్రంథాలయంలో మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్ చైర్మన్ గుర్రం మురళీమోహన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థుల్లో దాగిఉన్న అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. 20వ తేదీ వరకూ వారోత్సవాలు జరుగుతాయని, చివరిరోజు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తామన్నారు. మురళీమోహన్ మాట్లాడుతూ క్విజ్ కార్యక్రమం విద్యార్థులకు పోటీ పరీక్షల్లో రాణించడానికి, జీవితంలో ఉన్నత శిఖరాలు చేరడానికి దోహదం చేస్తాయని అన్నారు.కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు కందులఝాన్సీలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు. ఏటుకూరు శాఖ గ్రంథాలయంలో డాన్స్ కాంపిటీషన్ నిర్వహించారు. న్యాయ నిర్ణేతగా హెచ్‌ఎం వాణి వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి టి.గిరిధర్ కుమార్ ప్రసంగించారు.

పుస్తకాలు.. విద్యార్థుల నేస్తాలు

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కన్న మాస్టారు

స్టానిక టిజెపిఎస్ కళాశాల గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు భవిష్యత్తులో కత్రిమమేధ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్న విద్యాసంస్థల డైరెక్టర్ కన్న మాస్టార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యా సంస్థకి గ్రంధాలయం గుండె వంటిదని, విద్యార్థులు తప్పనిసరిగా గ్రంధాలయాన్ని వినియోగించుకొని జ్ఞానాన్ని పొందాలని చెప్పారు. అంతే కాకుండా పుస్తక పఠనం విద్యార్థుల మస్థిస్కాలను అభివద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తాయాని చెప్పారు. ఈవ్యాసరచన పోటీలలో పదవతరగతి విభాగంలో ఎస్‌కెబిఎం, ది సెంట్రల్ స్కూల్ ప్రధమ, ద్వితీయ బహుమతులు పొందాయి. ఇంటర్ విభాగంలో శారదా నికేతన్ ప్రధమ, ద్వితీయ బహుమతి పొందగా, చలమయ్య, మాజేటి గురవయ్య, శారదానికేతన్, ది సెంట్రల్ స్కూల్స్ ప్రోత్సాహక బహుమతులు పొందాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్.కామేశ్వరశాస్త్రి, పిజి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, డిగ్రీ, పిజి గ్రంధాలయ శాఖాదిపతులు బి.సాయికళ, కె.పద్మజ సిబ్బంది పాల్గొన్నారు.

జెఎసిని రాజకీయాల్లోకి లాగొద్దు

ప్రభుత్వ వైఫల్యాలను ఇప్పటికైనా సరిచేసుకోవాలి : బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన జెఎసి కన్వీనర్ భారవి

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో భారవి, ఇతర నాయకులు

శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో జెఎసిని రాజకీయాల్లోకి లాగొద్దని, నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన జెఎసి కన్వీనర్ ఎల్.ఎస్.భారవి అన్నారు. మంగళవారం అరండల్‌పేటలోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేట్ పేయర్స్ నాయకులు ఎం.రాధాకృష్ణ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వి.సదాశివరావు, అరండల్‌పేట, బ్రాడీపేట మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు బి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. భారవి మాట్లాడుతూ హైకోర్టు కమిషన్ బ్రిడ్జిని సందర్శించిన సందర్భంగా నగర మేయర్ జెఎసి నాయకుల్ని ఉద్దేశించి దుష్ట శక్తులు అని మాట్లాడటం సభ్యత కాదన్నారు. వివిధ వర్గాలకు చెందిన 22 సంఘాలు గత ఆరు నెలలుగా బ్రిడ్జికిక అనేక సవరణలు చేస్తూ, వాటి సాధనకు కృషి చేస్తుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ముందస్తు నిబంధనలు ఏవీ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. స్పష్టమైన ప్రణాళిక లేదన్నారు. నిర్మాణ సమయంలో సర్వీసు రోడ్డు ఇస్తామని జిఎంసి, ఇవ్వలేమని ఆర్‌అండ్‌బి వేర్వేరుగా ధోరణులు కలిగి ఉందన్నారు. ముఖ్యంగా విస్తరణలో నష్టపోతున్న వ్యాపారులకు చట్ట ప్రకారం పరిహారం ఇవ్వకుండానే పాత బ్రిడ్జిని కూల్చివేసి హడావుడిగా నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. వాటి అన్నింటిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయన్నారు. 46 మంది వ్యాపారులు పరిహారం కోరుతూ వేసిన పిటిషన్‌పై వారికి అనుకూలంగా కోర్టు డిక్రి ఇచ్చిందన్నారు. కోర్టు ఆదేశాలు కూడా అమలు చేయట్లేదన్నారు. టిడిఆర్ బాండ్లు ఇస్తామని, కోర్టులో కేసులు వాపసు తీసుకోవాలని అధికారులు వ్యాపారులను బెదిరించటం సరికాదన్నారు. ముఖ్యంగా ఆర్‌యుబిని ముందుగా నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యలు తలెత్తవని మొత్తుకున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. బ్రిడ్జి ప్రారంభమైన నాటి నుండి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. నగరం నడిబొడ్డున కీలకమైన బ్రిడ్జికి రూ.98 కోట్లు కేటాయించి, దాంతోనే సరిపెట్టాలని చూడటం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. గుంటూరు శివారు ప్రాంతాల్లో ఇటీవల మంజూరైన వివిధ బ్రిడ్జిలకు రూ.130 కోట్ల వరకూ మంజూరు చేసి, కీలకమైన శంకర్ విలాస్ బ్రిడ్జికి రూ.98 కోట్లతో సరిపెట్టటం సరికాదన్నారు. ప్రభుత్వ ప్రణాళిక లేమి ఫలితంగానే నేడు కోర్టులో అనేక కేసులు నడుస్తున్నాయని, వారి వైఫ్యలాన్ని జెఎసి నాయకులపై నెట్టాలని ప్రయత్నిస్తున్నారన్నారు.కేంద్ర మంత్రికి అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, పరిహారం ఇచ్చి, రోడ్డు విస్తరించి తర్వాత బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే ఆర్‌యుబి కూడా ముందుగానే నిర్మించాలని కోరారు.

స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పిగా శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పిగా గొట్టిపాటి.శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలసి, మొక్కను అందించారు. చాలా కాలంగా ఖాళీగా ఉన్న ఈ పోస్టును ప్రభుత్వం ఎట్టకేలకు భర్తీ చేసింది. 1995వ సంవత్సరంలో ఎస్సైగా పోలీస్ శాఖలో చేరి గుంటూరు రేంజ్ పరిధిలోని పలు జిల్లాల్లో ఎస్సైగా, సీఐగా బాధ్యతలు నిర్వహించి, డిఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొందారు. ఎస్సైగా, సీఐగా పలు పోలీస్ స్టేషన్లతో పాటు జిల్లా నేర రికార్డుల బ్యూరో విభాగం, మహిళా పోలీస్ స్టేషన్, ఇంటిలిజెన్స్, పోలీస్ ట్రైనింగ్ కాలేజీ వంటి పలు కీలక విభాగాలలో ఆయన విధులు నిర్వహించారు.



ఫిజియోథెరపీ వైద్యానికి ఉజ్వల భవిష్యత్తు

హారిక కాలేజి గ్రాడ్యుయేషన్‌డేలో ఎంపి శ్రీకృష్ణదేవరాయులు

ప్రజాశక్తి-గుంటూరు


విద్యార్థులకు డిగ్రీలు అందచేస్తున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయులు

వైద్య రంగంలో ఫిజియోథెరపీకి ఉన్నత భవిష్యత్తు ఉందని నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు అన్నారు. హారిక కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ మొదటి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ స్థానిక రాజాగారితోటలోని వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఎంపి శ్రీకష్ణదేవ రాయలు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఫిజియోథెరపీ అధునాతన శాస్త్ర సాంకేతికంగా అభివద్ధి సాధించిందన్నారు. వైద్య చికిత్సల తర్వాత రోగి సంపూర్ణ స్వస్థత చేకూరేందుకు ఫిజియోథెరపీ ముఖ్యపాత్ర పోషిస్తుందని చెప్పారు. వివిధ రంగాలకు చెందిన వత్తి వ్యాపార పారిశ్రామిక రంగాలకు చెందిన ఉన్నత వర్గాల వారికి, క్రీడాకారులు, సెలబ్రిటీల ఫిజికల్ ఫిట్నెస్ కాపాడుకోవడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర ఎంతైనా ఉన్నదన్నారు. హారిక ఫిజియోథెరపీ విద్యా సంస్థల చైర్మన్ షేక్ మహినా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యతో పాటు, పారామెడికల్, ఫిజియోథెరపీలో డిప్లమా, డిగ్రీ కోర్సులు ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షేక్.సుభాని, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ బి హరికృష్ణ, పారామెడికల్ ప్రిన్సిపల్ పుష్పలీల, ఒకేషనల్ ప్రిన్సిపాల్ శామ్యూల్ సతీష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళల నుంచి వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే మహిళా గ్రీవెన్స్ డేలో భాగంగా పలువురు మహిళల నుండి ఎమ్మెల్యే గళ్లా మాధవి వినతులను స్వీకరించారు. స్థానికంగా ఎదుర్కొంటున్న పలు సామాజిక సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. వీటిని గళ్లా మాధవి అధికారులకు వివరించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలను చెప్పులేక ఇబ్బందులు పడుతుంటారని భయ పడకుండా ధైర్యంగా చెప్పుకునే అవకాశం కల్పించామని తెలిపారు. పెన్షన్‌లు, పోలీస్ స్టేషన్ సంబంధిత సమస్యలు, హాస్పిటల్ ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, స్థానిక అభివద్ధి వంటి అనేక విభాగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. మహిళలు స్వేచ్ఛగా సమస్యలు చెప్పుకునే వాతావరణం ఇవ్వడం మా ధ్యేయమని, ఈరోజు పరిస్థితి ఏమిటంటే పురుషులు కూడా తమ సమస్య చెప్పాలంటే ఒక మహిళను వెంట తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీని వలన మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

చదువు, క్రీడలతో అత్యున్నత స్థానం

ప్రజాశక్తి-ఈపూరు

చదువుతోపాటు క్రీడలలో రాణించడం ద్వారా భవిష్యత్తులో అత్యున్నత స్థానాలు పొందవచ్చని ఎంఈఓ-1 డి జ్యోతి అన్నారు.మండల కేంద్రమైన ఈపూరు ఏపీ మోడల్ స్కూల్ నందు ఆంగ్ల ఉపాధ్యాయుడు వల్లెపు శ్రీనివాసరావు 16 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్‌ను, 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను వితరణగా మం గళవారం అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఉపాధ్యాయుడు వల్లెపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎంఈఓ-2 ఎ.రామతులసి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యం ప్రజలకు ఎంత గానో ఉపయోగపడుతుందనీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముప్పాళ్ల బ్రాంచి మేనేజర్ ఇంజర్ల శోభరాజు అన్నారు. సెంట్రల్ బ్యాంకు ముప్పాళ్ల బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం నర్సారావుపేటలోని డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. శోభరాజ్ మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యానికి దూరంగా ఉన్న పేద వర్గాలకు ఉచిత వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి, ఖాతాదారు లకు బ్యాంకు సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. అసిస్టెంట్ మేనేజర్ టి.కొండలరావు,ఫీల్డ్ ఆఫీసర్ యం.గణేష్, హెడ్ క్యాషియర్ పి.జాన్‌సైదా, గోల్డ్ అప్రైజర్ ఆంజనే యులు, బ్యాంకు సిబ్బంది సాయిహరీష్, విజయ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

ప్రజాశక్తి - రెంటచింతల

మాదక ద్రవ్యాలకు యువత బానిసలై భవిష్యత్తు పాడు చేసుకోవద్దని సాగరమాత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎలీషారాజ్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవ రణలో మాదక ద్రవ్యరహిత సమాజం కోసం కృషి చేస్తా మని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మత్తుతో భవిష్యత్ పాడవుతుందన్నారు.కార్యక్రమంలో లెక్చరర్లు శ్యామ్,కమర్, గోవిందు, వనజ, సుజాత, వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీలపై దాడులు అరికట్టాలి : సిపిఐ

ప్రజాశక్తి-దాచేపల్లి

దళితులు,మైనార్టీలు,ఆదివాసీలపై దాడులను అరికట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. సిపిఐ నేత హుస్సేన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత దేశంలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, గిరిజ నులు, ఎస్సీలపై అనేక రాష్ట్రాలలో దాడులు పెరిగాయ న్నా రు. రమణారెడ్డి, నాగరాజు, వెంకట్రావ్, కృష్ణారెడ్డి నేతలున్నారు.

72వ అఖిలభారత సహకార వారోత్సవాలు



ప్రతిజ్ఞ చేస్తున్న సహకార పరపతి సంఘ సభ్యులు

ప్రజాశక్తి - మాచర్ల

72వ అఖిలభారత సహకార వారోత్సవాలో భాగంగా పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కార్యాలయంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సొసైటి ఛైర్మన్ గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, డిసిఓ ఎం నాగరాజు, డి ఎల్ సిఓ టి. తిరుపతయ్య, ఎస్.డి.ఎల్.సి.ఓ షేక్ రహమతుల్లా, డైరెక్టర్లు బండారుపల్లి వెంకటేశ్వర్లు, వెండినాగేశ్వరరావు, చీఫ్ మేనేజర్ కరుణాకర్ బాబు, సూపర్వైజర్ టిసిహెచ్ అంజి రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. "ఆత్మ నిర్భర్ భారత్" నూరు శాతం అమలులో సహకార సంఘాల పాత్ర కీలకంగా మారిందన్నారు. సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిన రైతాంగం తిరిగి చెల్లించి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈపీఏసీఎస్ ద్వారా 60 సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్క రించి ప్రతిజ్ఞ చేశారు. ఆడిటర్లు కుశల్‌రావు, రాధారాణి, శివనాగేశ్వరరావు, సెక్రటరీ ఆర్.బ్రహ్మేశ్వరరావు,ఆర్.వెంకట్,జి నరసింహారావు, ఎనగంటి కోటయ్య రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రచన చిత్రలేఖనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మండ ల పరిషత్ ప్రాథమిక ఎస్టీ స్కూల్ హెచ్ఎం బి.పుష్పవతి బాసట సామాజిక సామాజిక సాంస్కృతిక అధినేత నూతల పాటి కాళిదాసు మతాల ఫైనాన్స్ ముత్తాడు ఫైనాన్స్ బ్యాంకు మేనేజర్, బి శివశంకర పర్య వేక్షణలో వ్యాసరచన చిత్ర లేఖనం ఏర్పాటు చేశారు. సిహెచ్ అంజమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించి పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. స్థానిక ఎడ్యూరు సంజీవరావు, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో ఆదర్శ్ పబ్లిక్ స్కూల్, సెయింట్ ఆన్స్ గర్ల్స్ హైస్కూల్, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జడ్.పి.గర్ల్స్ హైస్కూల్ ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. మాచర్ల గ్రంథాలయ అధికారి ఎం.మెర్సీ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన ముగింపు వేడుకలలో బహుమతులు అందజేస్తామని మెర్సీ తెలిపారు.

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో రొంపిచర్ల, సంతగుడిపాడు శాఖా గ్రంథా లయాల్లో 5విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేత లకు ఈ నెల 20న బహుమతులు అందజేస్తామని ఆయాశాఖల గ్రంథాల యాధికార్లు కేసరి రమణారెడ్డి, ఎం.నాగుల్ మీరావలి తెలిపారు. ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వినియోగంలోకి చెత్త సంపద కేంద్రాలు

ప్రజాశక్తి-ఈపూరు

చెత్త నుండి సంపద తయారు కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు నరసరావుపేట డిఎల్‌పి ఓ లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రం ఈపూరు చెత్త సంపద కేంద్రాన్ని మోడల్‌గా ఎంపిక చేసి నూరు శాతం లక్ష్యాన్ని చేరేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాల్సి ఉండగా హరిత రాయబారులు మొత్తం చెత్తను కలిపి తీసు కొని చెత్త సంపద కేంద్రాలకు తరలించకుండా రోడ్ల వెంబడి పడేస్తున్నట్లు గుర్తించామన్నారు. మార్చి 31కల్లా ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో శివ రామకృష్ణ అన్నారు.



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్పిఓ లక్ష్మణరావు

కంది, పత్తి దిగుబడి పెంపునకు సూచనలు

ప్రజాశక్తి - రాజుపాలెం

కంది, పత్తి పంటల దిగుబడి పెంచేందుకు వ్యవసాయా ధికారుల సూచనలు పాటిస్తూ, తగిన మోతాదులో మందులు పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి పి.నరసయ్య సూచించారు.మంగళవారం మండలం గణపవరం గ్రామంలో కంది పంటలో సామూహిక ప్రదర్శన క్షేత్రం, పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పి వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట పూత, కల్లె దశలో ఉందనీ ఈ దశలో శనగపచ్చ పురుగు , మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. శనగపచ్చ పురుగు ఆకులను గూడుగా చేసుకొని ఆకులపై ఉన్న పత్ర హరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు మొత్తం రంధ్రాలు పడటం జరుగుతుందనీ తెలిపారు. పత్తిపంట సాగు చేసిన రైతులు పత్తి మద్దతు ధరకు అమ్ముకోవడం కొరకు ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. పత్తి ఒక క్వింటాల్ మద్దతు ధర రూ 8110/- గా నిర్ణయించడం జరిగింది. తేమశాతం 8శాతం లేక అంతకంటే తక్కువ నుండి 12% వరకు మాత్రమే ఉండవలెను. 12% కంటే ఎక్కువ వచ్చిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరు. కావున పత్తి సాగు చేసే రైతులు సీసీఐ వారి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు. సీసీఐ ద్వారా పత్తి అమ్ముకోదలిచిన రైతులు తప్పనిసరిగా తమ సమీప రైతు సేవా కేంద్రంలో వారి పంట వివరాలు తెలియచేసి నమోదు చేసుకోవాలని నరసయ్య వివరించారు. మండల వ్యవసాయ అధికారి, పి వెంకట నర్సయ్య , గ్రామ ఉద్యాన సహాయకులు, రమేష్, దివ్య, గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

రూ 85 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ లే-అవుట్‌కు వెళ్లే మెయిన్ రోడ్డును ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ 85 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి మంగళవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా మరమ్మత్తులకు గురైన రోడ్లను బాగు చేయడంతో పాటు నూతన రోడ్డు మార్గాలు నిర్మిస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ఆ దిశగా ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. ఎన్టీఆర్ కాలనీ వాసుల కోరికను నెర వేరుస్తూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. 850 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ తారు రోడ్డుతో పాటు, 2026 మార్చి నాటికి కాలనీలో సైడ్ కాలువలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల నిర్మాణం కూడా పూర్తవుతాయన్నారు. రాష్ట్ర గ్రంథా లయ శాఖ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరస రావుపేట మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లు పాల్గొ న్నారు. ఎన్టీఆర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవిందబాబు చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నా క్యాంటీన్‌కు ఆర్ఓ ప్లాంట్ బహూకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు పి-4 కార్యక్రమం ద్వారా నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లోని అన్నా క్యాంటీన్‌కు రూ. లక్ష విలువైన మంచి నీటి ఆర్ఓ ప్లాంట్‌ను మురళీ పెయింట్స్ అధినేతలు కోట రామ లక్ష్మణ్, తండ్రి కోట మురళీమోహనరావు జ్ఞాపకార్థం విరాళంగా అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సేవా కార్యక్రమాన్ని ప్రారం భించి, దాతలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా అన్నా క్యాంటీన్‌కు వచ్చే ప్రతి పేద, మధ్య తరగతి వ్యక్తికీ స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు, క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదికలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని 23మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.14,64,050ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అంద చేశారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలీ జనసేన పార్టీ నాయకులు తవిటి భావన్నారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పియంఎవై ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహ సముదాయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్ళి అందజేశారు. చావలి ప్రీతికి మంజూరైనా రూ. 26,702 లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. అందజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,జనార్దన్, సాంబశివరావు, రజిని, చెన్నపట్నం సత్యం,అబ్దుల్ షబీనా బేగం, శివసుధ, దివి జయశ్రీ, దండే శ్రీలక్ష్మీసలా లీలావతి తదితరులు ఉన్నారు.

బరంపేటలో చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో బంగారు నానుతాడు లాక్కొన్నారు. అడ్డుకున్న బాధిత మహిళపై దాడికి పాల్పడిన సంఘటన సోమవారం తెల్లవారుజామున పట్టణంలో చోటుచేసుకుంది. 2 వ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బరంపేట మొదటి వీధిలో నివాసం ఉంటున్న పెరుగుపల్లి అభినయ ఇంటి ఎదుట తెల్లవారుజామున ముగ్గు వేస్తున్న సమయంలో ఇరువురు దుండగులు ఆమె మెడలో నానుతాడును లాక్కొని లాక్కున్నారు. ద్విచక్రవాహనంపై పారిపోతున్న వారిని అభినయ కేకలు వేసుకుంటూ వెంబడించి వాహనం వెనుక కూర్చున్న యువకుడిని పట్టుకున్న యువతిని నెట్టటంతో క్రిందపడింది. ఆమెకు బలమైన గాయాలయ్యాయి. సమా చారం అందుకున్న సిఐ ప్రభాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ ఫుటేజ్ వీడియోలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

జాబ్ మేళాలో 62 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - మాచర్ల

ప్రభుత్వము ఆదేశాల మేరకు నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు నందు జాబ్ డ్రైవ్ ను నిర్వించడం జరిగింది. ఈ జాబ్ మేళాకు 10 కంపెనీలు హాజరు కాగా 173 మంది ఇంటర్వ్యూలకు హాజరుఅయ్యారు. అందులో 62 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళ ను మాచర్లలో నిర్వహించడం చాలా సంతోషకరమని నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందలు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మరెన్ని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి నైపుణ్యాభివద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం.రవీంద్ర నాయక్, కిరణ్, రామకష్ణ రెడ్డి, శ్రీకాంత్, జానీ బాషా, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.